వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 22 అక్టోబర్ 2024

జాతీయ కబడీ పోటీలకు గౌతమీ విద్యార్థిని ఎంపిక

ప్రొద్దుటూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు మండల పరిధిలోని గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం సియస్ఐ విభాగానికి చెందిన కె.హర్షిత జాతీయ స్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రామసుబ్బమ్మ తెలియజేశారు. గురువారం చిత్తూరు జిల్లాలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన జేఎన్టీయూ కబడ్డీ జట్ల ఎంపికలో నిర్వహించిన పోటీల్లో ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన జెన్టీయూ జట్టు నవంబర్ 26 నుండి చెన్నైలోని అళగప్ప యూనివర్సిటి నందు జరిగే దక్షిణాది అంతర విశ్వ విద్యాలయాల టోర్నీలో తలపడనున్నారన్నారు. ఎంపికైన విద్యార్థినిని కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూరు, రవీంద్ర రెడ్డి, కో-డైరెక్టర్ శైలూష, వివిధ విభాగ అధిపతులు ప్రకాష్ రావు, మహమ్మద్ జాబీర్, యాకూబ్ అలీ, విజయమ్మ, ఫిజికల్ డైరెక్టర్ జి.ఓబయ్య, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం అభినందనలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన ఎగువగొట్టివీడు విద్యార్థులు

గాలివీడు, అక్టోబర్ 21(ప్రభాతవార్త):

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర ఎయిడెడ్ హైస్కూల్ బయనపల్లి, కడప నందు ఈ నెల 21వ తేదీన జరిగిన అండర్-17 ఖోఖో బాలికల విభాగంలో ఎగువగొట్టివీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.రెడ్డిప్రియ(10వ తరగతి), అండర్-14 బాలుర విభాగంలో పి.సునీల్కుమార్నాయుడు(7వ తరగతి) స్టాండ్బైగా ఎంపిక అయ్యారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.వెంకట్రామిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

రూ.15వేల కోట్ల పనుల రద్దుకు రంగం సిద్ధం ?

రీ టెండర్లకు ప్రణాళికలు సిద్ధం ?

రాజంపేట,అక్టోబర్ 21,ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వంలో చేపట్టిన నిధుల లేని పనులకు సుమారు రూ.15వేల కోట్ల విలువ చేసే పనులను రద్దు చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. దీనికి గాను ప్రభుత్వం ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్లకు సంబంధించి రూ.15వేల కోట్లకు గాను రీ టెండర్లు పిలిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి పంపమన్నట్లు సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాలకు సంబంధించి కేవలం ఇరిగేషన్ శాఖకు సంబంధించి రూ.10వేల కోట్లకు పైగా ఆర్ అండ్ బి పంచాయితీ రాజ్ శాఖలకు సంబంధించి సుమారు రూ.5కోట్ల మేర పనులకు రద్దు చేసి రీ టెండర్ పిలిచే అవకాశాలున్నట్లు సంబందిత శాఖాధికారులు అంటున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గత నెల 27న నోట్ ఫైల్ జారీ చేయడం జరిగిందన్నారు. దీనికి గాను వారం రోజుల్లోపే సంబంధిత శాఖలకు చెందిన అధికారులు ప్రణాళికలు కూడా సిద్ధం చేసి పంపినట్లు తెలిసింది. గత ప్రభుత్వంలో అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.800కోట్ల నిధులను మంజూరు చేసింది అదేవిధంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో చెరువులకు నీటిని నింపేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ పనుల కోసం రూ.220కోట్లు మంజూరు చేయడం జరిగింది. అదేవిధంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రెడ్డివారిపల్లె సమీపంలో గుంజన నది కి ప్రొటక్షన్ వాల్ ఏర్పాటు కొరకు రూ.28 కోట్లు మంజూరు చేయడమైనది. ఈ విధంగా ఉమ్మడి జిల్లాల్లో ఇరిగేషన్ శాఖ నుంచి వేల కోట్ల నిధులను వెచ్చించి అనేక రకాల నీటి ప్రాజెక్టు పనులను చేపట్టడం జరిగింది. అయినప్పటికీ ఇందులో రూ.10వేల కోట్ల పనులు నిలిచిపోవడంతో ప్రభుత్వం వాటిని రద్దు చేసి రీ టెండర్కు ప్రతిపాధనల ప్రణాళికలను కోరినట్లు తెలిసింది. అదేవిధంగా ఆర్అండ్బి పంచాయితీ రాజ్ శాఖల్లో అనేక పనులు పూర్తి కాగా, రెండు శాఖలకు సంబంధించి కేవలం రూ.5వేల కోట్ల లోపే పనులు రద్దై పనుల రీ టెండర్ల కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. ఈ పనులు రద్దు కావడానికి రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలో పనులు మంజూరైనప్పటికీ ఇంత వరకు ప్రారంభం కానివి, 25శాతం లోపు పనులు జరిగిన వాటన్నింటినీ రద్దు చేసి రీ టెండర్ ద్వారా పనులు చేపట్టేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇరిగేషన్ శాఖలో రూ.10వేల కోట్లు, ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్ శాఖల్లో రూ.5వేల కోట్ల మేర పనులు 25శాతం లోపు అసలే ప్రారంభం కానివి ఉన్నాయన్నారు. వీటిల్లో ప్రధానంగా అన్నమయ్య డ్యాం, లిఫ్ట్ ఇరిగేషన్, రక్షణ గోడలు సంబంధించిన పనులు కేవలం ఒక రాజంపేట డివిజన్లోనే సుమూరు రూ.1050 కోట్ల మేర పనుల నిధులు రద్దయే అవకాశాలు కనపడి రీ టెండర్ కోరేందుకు సంబంధిత శాఖల అధికారులు ప్రతిపాదనలతో కూడిన ప్రణాళికలు పంపడం జరిగింది. ఇదేవిధంగా మిగిలిన రెండు శాఖలకు సంబంధించి రాజంపేట డివిజన్లో రూ.700కోట్లకు పైగా పనులు రద్దు చేసి రీ టెండర్ కోసం ఆ శాఖాధికారులు కూడా ప్రణాళికలు పంపినట్లు తెలుస్తోంది. ఇలా ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా మూడు శాఖలకు సంబంధించి రూ.15వేల కోట్ల పనులకు కొత్తగా టెండర్లు పిలిచి పనులు చేపట్టే అవకాశాలు కనబడుతున్నాయి. ఈ విషయమై ఇరిగేషన్ శాఖ సిఈ మల్లికార్జున రెడ్డి ని వివరణ కోరగా 25శాతం లోపు పనులు, ఇంత వరకు ప్రారంభం కాని పనులకు సంబంధించి తిరిగి ప్రభుత్వం రీ టెండర్లు పిలిచి పనులు చేపడుతుందని తెలిపారు. దీంతో అన్నమయ్య డ్యాంకు అత్యాదునికమైన టెక్నాలజీతో పనులు చేసేందుకు ప్రభుత్వం రీ టెండర్ పిలుస్తోందని తెలియజేశారు.

25శాతం పనులు జరగని రక్షణ గోడ

పనులు ప్రారంభం కాని పెనగలూరు పెద్ద చెరువు

జోరుమీదున్న...మంగతాయి

- లోపల బయటా ఆటలే అధికం
- మండలాల నుంచి తరలివస్తున్న పేకాట రాయుళ్లు
- కేంద్ర బిందువైన రామసముద్రం బస్టాండు

మదనపల్లె, అక్టోబర్ 21 ప్రభాతవార్త :

నియోజకవర్గమంతటా కరువు విలయతాండవిస్తోంది. పేకాటరాయుళ్ళు మాత్రం లక్షల రుపాయలతో మహా జోరుగా మంగతాయి ఆటను కొనసాగిస్తున్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతాలలోని అటవీ ప్రాంతాలను పేకాట స్థావరాలుగా చేసుకొని భారీగా జూదం ఆడుతున్నారు. అన్నమయ్య జిల్లా నుంచే కాక అటు చిత్తూరుజిల్లాలోని అనువుగా ఉన్న నియోజకవర్గాల నుంచి, జిల్లాకు ఆనుకొని ఉన్న కర్నాటక రాష్ట్రం పలు జిల్లాల నుంచి పేకాట రాయుళ్ళు ఉదయం 8గంటల నుంచి 10గంటలలోగా సెల్ఫోన్ల ద్వారా సమాచారం అందుకొని వాలిపోతున్నారు. ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా వారు తెలిపిన స్థావరాలకు దర్జాగా చేరుకుంటున్నారు. కర్నాటక బార్డర్, శ్రీనివాసాపురం, చింతామణి, రాయల్పాడు, అనంతపురం జిల్లా, కదిరి, ముదిగుబ్బ వంటి కొండ ప్రాంతాలకు చేరుకొని వారి వారిస్థావరాలను ముందుగా గుర్తించుకొన్న స్థానాలకు చేరుకొంటున్నారు. ఇటు కర్నాటక నుంచి చింతామణి, శ్రీనివాసపురం మీదుగా చీకలబైలు గుట్టల ప్రాంతాల్లోకి వాహనాల్లో వచ్చి పేకాటస్థావరాలకు చేరుకొంటున్నారు. అక్కడక్కడ సిద్ధంగా ఉంచిన వివిధ బైకులపై జూదం జరగే స్థావరాలకు చేరిపోతూ వారి పనులను చక్కగా జరుపుకొంటున్నారు. జూదగాళ్ళకు అటవీప్రాంతమే కాకుండా చెరువులు, కుంటల్లో చల్లని ప్రదేశాలు కనపడితే ఎక్కడి పడితే అక్కడే స్థావరాలను ఏర్పాటుచేసుకొంటున్నారు. గత పదిరోజులుగా చరవాణి ద్వారా సమాచారాన్ని తెలుసుకొని ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న జూదస్థావరాలకు ఎలాంటి అనుమానం రాకుండా వెళ్ళిపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అనుమానం రాకుండా బొప్పాయి, అరటి, వ్యాపారస్తులమని చెప్తున్నారు. వీరికి ఆయా ఏరియాల్లో కొందరు సహకరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. పేకాట రాయళ్ళకు సహకరించే వారికి రోజుకు రూ.400లు కూలి, మందు,భోజనం ఇస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. కొండప్రాంతం, అటవీప్రాంతాల్లో, మామిడి తోపుల్లో ఈ జూదం జోరుగా జరుగుతున్నట్లు సమాచారం. ఇటీవల పోలీసులు ఓ జూద స్థావరాలపై దాడి చేసినప్పుడు ఎవరికి అనుమానం రాకుండా జూదగాళ్ళు వాహనాల టైర్లకు గాలి తీసేసి పంచర్ అయినట్లు నటిస్తూ జూదం జోరుగా జరిగినట్లు సమాచారం. మరి కొందరు జూదమాడడానికి వందకు రూ.10వడ్డీకి తీచ్చి మరీ ఆడుతున్నారు. ఇందులో పొగొట్టుకొన్నవాళ్ళు అధికమేనని చెప్పవచ్చు. ఒకొక్క జూద స్థావరాల్లో చిన్నపాటి గొడవల జరిగినా స్థావరాలను రోజురోజుకు మరోచోటికి మకాం మార్చుతున్నట్లు తెలిసింది. మండల సరిహద్దుల్లోని కొండ ప్రాంతాలు, తోపులు లాంటి ప్రాంతాల్లో జూదమాడుతున్న స్థావరాలకు మంచినీళ్ళతోపాటు మద్యం, భోజనం అందిపోతున్నాయి. పోలీసుల బెడదతో వారానికో, పదిరోజులకో ఒక్కసారి మకాం మార్చుకొంటూ మూడు పువ్వులు, ఆరుకాయల్లా వీరి పేకాట జరుగుతోంది. కష్టపడి పండించే రైతుకు మాత్రమే కరువు కనిపిస్తుంటే పేకాట ఆడేవారికి కరువు కాకుండా పేకాటే కనపడుతుంది. చుట్టుపక్కల ప్రాంతాలలో జరుగుతున్న పేటకా స్థావరనాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టి కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రిజర్వాయర్ నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలి

సబ్కలెక్టరేట్ వద్ద నిర్వాసితులు ధర్నా

ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

మదనపల్లె, అక్టోబర్ 21 ప్రభాతవార్త :

ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం సబ్కలెక్టరేట్ కార్యాలయం ముందు రిజర్వాయర్ నిర్వాసితులతో కలసి ఆయన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురబలకోట మండలం పిచ్చలవాండ్లపల్లె గ్రామంలోని శీతివారిపల్లె, కొత్తపల్లి, బి.కొత్తకోట మండలం కోటావూరు గ్రామం చౌకకుంటపల్లె, దిన్నిమీదపల్లె గ్రామాల్లో నివాసం ఉన్న 300మంది రైతులు ముదివేడు రిజర్వాయర్ నిర్మాణం కోసం 780ఎకరాల భూమిని కోల్పోతున్నారన్నారు. వీరికి ఇంతవరకు నష్టపరిహారం చెల్లించలేదన్నారు. గతంలో రిజర్వాయర్ నిర్మించే ప్రాంతంలో వ్యవసాయం చేసుకొంటూ ఎడాదికి రెండు, మూడు పంటలు పండించుకొంటూ జీవనం పొందేవారన్నారు. ప్రభుత్వం ఆమోదం లేకుండా బలవంతంగా రిజర్వాయర్ నిర్మాణానికి భూములు లాక్కొని ఇంతవరకు పరిహారం చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పరిహారం లేక, భూమి లేక రైతులు పూర్తిగా జీవనోపాధిని కోల్పోయారన్నారు. త్వరలోనే రైతుకు పరిహారం ఇవ్వకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. అదే విధంగా ఇండ్లు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించాలన్నారు. అనంతరం సబ్కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు హరిశర్మ, ప్రభాకర్రెడ్డి, శంకర్రెడ్డి, శ్రీనివాసులు, సురేంద్రరెడ్డి, తిరుమలరెడ్డి, సురేష్, ప్రభాకర్రెడ్డి, యుగంధర్రెడ్డి, అమరావతి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువు

:మాటల్లో చెప్పలేని దారుణం : శాంతిభద్రతలు లోపించాయి.

బద్వేలు, అక్టోబర్ 20 ప్రభాతవార్త:

దస్తగిరమ్మను దారుణంగా చంపడం హేయమైన చర్య అని కడప ఎంపి అవినాష్రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కడప ఎంపీ అవినాష్రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డిలు దస్తగిరమ్మ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆడబిడ్డలకు రక్షణ కరువైందని కొద్దిరోజులలోనే అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయన్నారు.ఈ రోజు బద్వేలులో దస్తగిరమ్మపై జరిగిన సంఘటన మాటల్లో చెప్పలేని అమానుషమని ప్రభుత్వం నిద్రపోతుందా అని ప్రశ్నించారు. ఈ నాలుగు నెలల్లో 74 సంఘటనలు జరిగితే ప్రభుత్వం ఏమి చేస్తుందని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్లో శాంతి భద్రతలు ఉన్నాయా, మహిళలకు రక్షణ ఉందా, ఆడబిడ్డ బయటకు వెళితే ఇంటికి తిరిగి రాగలదా ఇలాంటి ప్రభుత్వంలో మహిళలకు ఏం భద్రత కల్పిస్తారో ముఖ్యమంత్రే స్వయంగా చెప్పాలన్నారు. దస్తగిరమ్మ, 10వ తరగతిలో పాఠశాలలోనే ప్రథమ శ్రేణి సాధించిందని, తల్లిదండ్రులకు అండగా ఉంటుందనుకున్న సమయంలో విష్ణేష్ అనే మానవమృగం చేతిలో ఆ బాలిక ప్రాణాలు వదలడం దురదృష్టకరమని ఈ సంఘటనతో తల్లిదండ్రులు జీర్ణించుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న ఇలాంటి బాలికలపై జరుగుతున్న ఘటనలను ప్రభుత్వం సీరియస్గా తీసుకోకపోతే రాబోయే రోజుల్లో మానవమృగాలకు భయం లేకుండా పోతుందని కఠిన మైన శిక్ష పడాలని వారు కోరారు. దిశ చట్టం యాప్ అమలులలో ఉండి ఉంటే పది నిమిషాలలోనే సంఘటనా స్థలానికి చేరుకుని ఆ బాలికను పోలీసులు రక్షించేవారని ఈ ప్రభుత్వం వలన ఆ యాప్ పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. ఇలాంటి సంఘటనే 2021లో గుంటూరులో జరిగినపుడు వెంటనే స్పందించి న్యాయం చేయడం జరిగిందన్నారు. ఇలాంటి సంఘటనలు పెరిగిపోతున్న తరుణంలో మహిళలకు రక్షణ విషయంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించిందన్నారు. ప్రభుత్వం మొద్దునిద్ర వీడి మేల్కోవాలని సూచించారు.

బాలికపై ఇంత దారుణం జరిగితే హోంమంత్రి ఎక్కడ: ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే : మన రాష్ట్రంలో మహిళలపై ఇంత దారుణం జరుగుతుంటే మహిళాహోమంత్రి ఎక్కడ అని ఎమ్మెల్యే డాక్టర్ సుధ ప్రశ్నించారు. దస్తగిరమ్మలాంటి దారుణమైన సంఘటన మరో మహిళకుగాని,బాలికకు జరగకూడదని దీనిపై వెంటనే స్పందించకపోతే పోరాడుతామని రాజకీయాలు పక్కనపెట్టి గట్టి చర్యలు తీసుకోవాలనిఎమ్మెల్యే అన్నారు. దస్తగిరమ్మపై జరిగిన దారుణాన్ని చూసి తల్లిదండ్రులు తట్టుకోలేకున్నారని వారికి ప్రభుత్వం ఎలాంటిభరోసా ఇస్తుందో చూడాలని ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి అన్నారు. మహిళలకు ఈ ప్రభుత్వంలో రక్షణ కరువైందని ఈ సంఘటనచూస్తేనే అర్థమవుతుందన్నారు.ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఎలాంటి సంఘటన జరిగినా తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు.వీరివెంట మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్రెడ్డి, మాజీ కుడా చైర్మన్ సింగసాని గురుమోహన్, బంగారు అంగడి శ్రీను, సుందరరామిరెడ్డి,కరెంటు రమణారెడ్డి, సంబటూరు ప్రసాద్, యద్దారెడ్డి, వెంకటేశ్వర్లు, రెడ్యం వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పోలీస్ అమర వీరులకు ఘనంగా నివాళి

ప్రొద్దుటూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్సిసి మరియు ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ గీతాశ్రమం నందు సోమవారం పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. కళాశాల నుంచి ర్యాలీగా శివాలయం సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి కొవొత్తులతో చేరుకొని నివాళులర్పించారు. విధి నిర్వహణ అడుగులలో ఊపిరి త్యాగంగా నీవు చేసిన ప్రతిజ్ఞకు కట్టుబడి, అర్పించిన నీ ప్రాణ త్యాగ నిరతి ఈ సమాజం ఎన్నటికి మరచిపోదని త్యాగమూర్తులను స్మరించుకుందాం అమర పోలీస్ వీరులకు నివాళులు అర్పిస్తాం అనే నినాదాలతో వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరి నారాయణ, కళాశాల కోఆర్డినేటర్ గౌరీ శంకర్, ఎన్సీసీ మాస్టర్ దావీద్ మరియు ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసుల సేవలు అజరామరం.. స్ఫూర్తిదాయకం

కడప క్రైం, అక్టోబరు 21, ప్రభాతవార్త:

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో అమరవీరులకు 6వ జిల్లా అదనపు న్యాయమూర్తి షేక్ ఇంతియాజ్ అహ్మద్, జిల్లా ఇన్ఛార్జి కలెక్టర్ అదితి సింగ్, జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్రాజులు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజానికి వెన్నముక లాంటి పోలీసులు లేకపోతే అరాచక శక్తులు విజృంభిస్తాయన్నారు. సోమవారం నగరంలోని పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన స్మృతి పరేడ్కు వారు ముఖ్య అతిథులు హాజరై పోలీసు సేవలను కొనియాడారు. అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని 1959 అక్టోబరు 21న లడక్లో హాట్ స్ప్రింగ్స్ వద్ద 10 మంది సీఆర్పీఎఫ్ జవాన్లను అక్రమంగా భారతదేశ భూభాగంలోకి వచ్చిన చైనా దేశం దళాలు బలిగొన్నాయని గుర్తు చేశారు. వారి ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ ఏటా అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. జిల్లాలో 17 మంది సిబ్బంది వివిధ కారణాలతో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. వారు అందించిన సేవలకు పోలీసు శాఖ ఎప్పటికీ రుణపడి ఉంటుందన్నారు. వారి కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ తరుపున ధన్యవాదాలు తెలిపారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం అమరులైన పోలీసు, హోంగార్డుల కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) ప్రకాష్బాబు, ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్య, ఏఆర్డీఎస్పీ మురళీధర్, కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, పులివెందుల డీఎస్పీ మురళీనాయక్, మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ హేమకుమార్, ఆర్ఐలు ఆనంద్, వీరేష్, శ్రీశైలరెడ్డి, శివరాముడు, టైటస్, ఆర్ఎస్ఐలు, నగరంలోని సీఐలు, ఎస్సైలు, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, విధి నిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అన్నమయ్య ప్రాజెక్టు వరదతో సర్వస్వం కోల్పోయాం

రుణాలు మాఫీ చేయాలని సబ్ కలెక్టర్కు రైతుల వినతి

ప్రభుత్వానికి నివేదిక పంపుతామని సబ్ కలెక్టర్ హామీ

రాజంపేట అర్బన్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

2021 వరదల్లో అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్ డ్యాం కొట్టుకుపోయి సర్వస్వం కోల్పోయామని మానవతా దృక్పథంతో పంట రుణాలు, పంట రుణాలు మాఫీ చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని రెండు గ్రామాల ప్రజలు రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవిని కలిసి కోరారు. వరదల వల్ల ప్రతి ఒక్క ఇంటికి పెద్దఎత్తున నష్టం జరిగిందని కోలుకోలేని విధంగా దెబ్బ తీసిందని రెండేళ్ల పాటు అష్ట కష్టాలు పడ్డామని రైతులు సబ్ కలెక్టర్కు వివరించారు. పంట పొలాలన్ని సర్వ నాశనం అయ్యాయని తెలియజేశారు. ప్రధానంగా భూములన్ని ఇసుక మేటల్తో నిండిపోయి బాగు చేసే పరిస్థితి కూడ లేకుండా పోయిందన్నారు. అంతేకాకుండా పలువురు రైతులు బంగారు తనఖా పెట్టి బ్యాంకుల్లో రుణాలు తీసుకున్నారని తెలియజేశారు. ప్రభుత్వం మానవతా దృస్టితో పంట రుణాలు, బంగారు కుదువ పెట్టి తీసుకున్న రుణాలను మాఫీ చేసి ఆదుకోవాలని సబ్ కలెక్టర్ను కోరారు. ఇప్పటికి కూడ వరద విలయం నుంచి కోలుకోలేదని ఈ పరిస్థితుల్లో రుణాలు ఎలా చెల్లించడం అని రైతులు తెలియజేశారు. రైతుల గోడు విన్న సబ్ కలెక్టర్ రుణమాఫి గురించి ప్రభుత్వానికి నివేదిక పంపుతామని తెలియజేశారు. ప్రజా పరిష్కార వేదికలో కులపత్తూరు, కొవ్వూరు పేట గ్రామాలకు చెందిన ప్రతాప్ రెడ్డి, శివకుమార్ రాజు పలువురు రైతులు పాల్గొన్నారు. అంతకుముందు గ్రీవెన్ సెల్లో పలు మండలాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను సబ్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సంధర్భంగా మండల స్థాయిలోని సమస్యలు కూడ రాజంపేటకు రావడం పట్ల ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే సంబంధింత తహసీల్దార్లకు మండల స్థాయిలోని సమస్యలు అక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎస్సార్ఐటీలో ప్రాంగణ ఎంపికలు

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

సాయిరాజేశ్వరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నాడు బెంగుళూరుకు చెందిన కారిజో ఎడిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారు బీ.టెక్ ఫైనలియర్ అన్ని బ్రాంచులు మరియు ఎంబీఏ వారికి నిర్వహించిన ప్రాంగణఎంపికలలో బిజినెస్ డెవలప్మెంట్ అసోసియేట్(బీ.డీ.ఏ) ఉద్యోగాలకు ఏ.నిఖిత(ఈఈఈ), ఎస్.సనాల్పిన్(సీఎస్ఈ), బి.ముఖేష్(సీఎస్ఈ), ఎం.దివ్యశ్రీ(ఈసీఈ), ఎన్.ఎస్ కౌసర్ నయీమ్(ఎంబీఏ), జీ.సంధ్య(ఎంబీఏ), ఎస్.గైబున్నీసా బేగమ్(ఎంబీఏ) మొత్తం ఏడు మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఎంపికైన వారికి సంవత్సరానికి 4లక్షలు వేతనం ఇవ్వబడుతుందని టీ.పీపో సునీల్ తెలిపారు. ఈ సంధర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు చైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ వెంకటేశ్వర రెడ్డి, హెచ్ఓడీలు, అధ్యాపకులు అభినందించారు.

రైతు అవగాహన సదస్సు

మైదుకూరు,అక్టోబర్ 21,ప్రభాతవార్త:

మైదుకూరు మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం వనిపెంట నందు కోరమాండర్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ వారితో కలిసి సంయుక్తంగా మినుము పంట యాజమాన్య సాగు పద్ధతులపై రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ యం.బాలకృష్ణ సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి మినుము సాగు గురించి సవివరంగా చర్చిస్తూ,విత్తన శుద్ధి పొలం తయారీ,పోషక యాజమాన్యము,చీడపీడల నిర్మూలన పద్ధతుల గురించి విశ్లేషించారు.కోరమండల్ జోనల్ మేనేజర్ రమణారెడ్డి మినుము పంటపై ఉపయోగించే వివిధ రకాల రసాయనాలు వాటి ఉపయోగాలు,డ్రోన్స్ వినియోగం, గురించి తెలిపారు.బాల నరసింహారెడ్డి,వివిధ గ్రామాల్లో సాగు చేసే మినుము,వాటి అవశ్యకతను పంటలో చేపట్టవలసిన వివిధ పనుల గురించి తెలియజేశారు. కడప ఏరియా మేనేజర్ నర్సిరెడ్డి మరియు లింగారెడ్డి వివిధ కోరమండల్ కంపెనీ వారి ఉత్పత్తుల గురించి క్షుణ్ణంగా తెలియజేశారు. డాక్టర్ ఫిరోజ్ హుస్సేన్,శాస్త్రవేత్త ఉద్యాన విభాగం అరటి,పసుపు సాగులో మెలకువల గురించి వివరించారు. ఈ అవగాహన సదస్సుకు సుమారుగా వివిధ గ్రామాల నుంచి వందమందికి పైగా రైతు సోదరులు పాల్గొన్నారు.

కారు ఢీ కొని రైతుకు తీవ్ర గాయాలు

మదనపల్లె, అక్టోబర్ 21 ప్రభాతవార్త :

గాయపడిన రైతు

కారు ఢీ కొని రైతు తీవ్రంగా గాయపడినట్లు నిమ్మనపల్లె ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. మండలంలోని సామకోటవారిపల్లెకు చెందిన రైతు క్రిష్ణయ్య(58) సోమవారం సొంత పనిపై బైకులో నిమ్మనపల్లెకు వస్తుండగా మార్గమద్యవీ వీరా చెరువుకట్టపై కారు బైకును ఢీ కొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ రైతును 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. పరిస్థితి విషమించడంతో రుయాకు తరలిం చారు.

సుగాలి తాండ వంకను పరిశీలించిన అధికారులు

దువ్వూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

మండల పరిధిలోని నీలాపురం గ్రామం నుండి సుగాలి తాండకు పోయే రహదారిలో ఉన్న వంకను పంచాయతీరాజ్ అధికారులు సోమవారం పరిశీలించారు. నీలాపురం నుండి సుగాలి తాండకు పోయే రహదారిలో ఉన్న వంక ఇటివల వర్షాలు రావడం అలాగే తెలుగు గంగ లీకేజీ వాటర్‌తో ఎక్కువగా ప్రవహిస్తుంది. ఇటివల వర్షాలు రావడం ఎక్కువగా నీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని సమస్యను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో పంచాయతీ రాజ్ ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, డీఈ మధుసూధన్ బాబు,ఏఈ సుబ్రమణ్యంలు వంతెన నిర్మించేందుకు వంకలను పరిశీలించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వంతెన నిర్మించేందుకు అంచనాలు తయారు చేసి జిల్లా అధికా రులకు పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంజీవరెడ్డి, రాఘవ, ప్రజలు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలి

దువ్వూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

ప్రజలు, రైతుల నుండి వచ్చే రెవెన్యూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మండల తహసీల్దార్ ఇక్బాల్ బాష అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రజల నుండి రైతుల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సమస్యలు ఎక్కువగా తమ భూమి ఆన్‌లైన్ కాలేదని రీ సర్వేలో పొలం విస్తీర్ణం తగ్గిందని పలువురు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం గ్రామ రెవెన్యూ అధికారులచే సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ వేణుగోపాల్, ఆర్ఐ జాన్సన్‌పాల్గొన్నారు.

బాల కార్మికుల చేత పనిచేయించడం నేరం

బాల కార్మిక నిర్మూలనపై అవగాహన కల్పిస్తున్న అదికారులు

పీలేరు, అక్టోబరు 21 ప్రభాతవార్తః

బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం నేరమని అలా పనిలో పెట్టుకున్న యజమానులను కఠిన శిక్షలుంటాయని పీలేరు సహాయ కార్మిక అధికారి కేఆర్. ఆనందబాబు, ఎంఈఓ లోకేశ్వర రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్మిక శాఖ సహాయ కార్మిక అధికారి న్యూఢిల్లీ జాతీయ బాలల హక్కుల పరిరక్షణ సంస్థ ఆదేశాలతో రాష్ట్రకార్మిక శాఖ కమిషనర్ సూచనలపై జిల్లా కలెక్టరు, కార్మిక శాఖ జిల్లా అధికారుల పర్యవేక్షణలో ఈనెల 21 నుంచి నవంబర్ 20 వరకు బాల కార్మికులను గుర్తించేందుకు తనిఖీలు , పునరావాసం, కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం పీలేరు పట్టణంలోని పలు షాపులలో, ప్రయివేటు సంస్థలలో మండల టాస్కుఫోర్సు కమిటీ సభ్యులు తనిఖీలు నిర్వహిస్తూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 14 ఏళ్ల లోపు వయస్సు ఉన్న పిల్లలు బడిలో ఉండాలని, పనిలో కాదన్నారు. అంతే కాకుండా బాల కార్మిక వ్యవస్థ నుంచి పిల్లలను విద్యకోసం ప్రోత్సహించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పీలేరు సహాయ కార్మిక అదికారి ఆనందబాబు, ఎంఈఓ లోకేశ్వరరెడ్డి, ఐసీడీఎస్ వైద్యశాఖల సిబ్బంది గ్రేట్ విజన్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు జీవీఎస్ బాబు, సాంఘిక సంక్షేమశాఖ సిబ్బంది మండల న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

(బీసీ-బీ) దవీకరణ జారీ చేయాలని ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న పెరికబలిజ కులస్తులు

పీలేరు, అక్టోబరు 21 ప్రభాతవార్తః

మండలంలో పెరిక బలిజ కులస్తులమైన మేము గతంలో అనేకసార్లు పెరిక బలిజ (బీసీ-బీ) కుల దవీకరణ పత్రం జారీచేయడం జరిగింది. దీని ఆధారంగా సెప్టెంబరు 09న రాష్ట్ర కాపునాడు ఉపాధ్యక్షులు జీవి.రమణ, కమిటీ మెంబరు సుబ్రమణ్యం, రామకష్ణమూర్తి అన్నమయ్య జిల్లా కార్యాలయం నందు జిల్లా మెజిస్ట్రేట్‌గారికి వినతిపత్రం సమర్పించాము. దీంతోపాటు సమర్పించిన నకలు పత్రాలను పరిశీలించి సహదయంతో పీలేరు తహశీల్దారు పెరికబలిజ కుల దవీకరణ పత్రాలు జారీచేయమని తెలిపారు. దీనిని అనుసరించి కుల దవీకరణ పత్రాల కొరకు రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నా తిరస్కరించి పెరిక బలిజకు కుల దవీకరణ పత్రం ఇవ్వమని తేల్చి చెప్పారు. ఈవిషయమై స్థానిక తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లి వినతిపత్రం సమర్పించామున్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

బద్వేలు, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

దస్తగిరమ్మను అమానుషంగా, దారుణంగా హతమార్చిన నిందితుడు విష్ణుష్‌ను కఠినంగా శిక్షించాలని జనసేన కడపజిల్లా కో ఆర్డినేటర్ సుంకర శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం జనసేన నాయకులు దస్తగిరమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ 16 సంవత్సరాలు కలిగిన బాలికను ఒళ్లంతా కాలిపోయేలా చేసి శవమై ఇంటికి తిరిగి వచ్చిన దస్తగిరమ్మను చూసి ఆ కుటుంబం పడే బాధ ఎవరూ తీర్చలేరని శ్రీనివాసులు అన్నారు. ప్రేమ పేరుతో కామవంచనకు గురై దారుణంగా హతమార్చిన నిందితుడి పట్ల ప్రభుత్వం ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా కఠినాతికఠినంగా శిక్షించినపుడే మరొకరు ఇలాంటివి చేయాలంటే భయపడతారన్నారు. వారి కుటుంబం పడే బాధను చూస్తుంటే ఆవేదనకు గురవుతున్నామని జనసేన ఆ కుటుంబానికి అండగా ఉంటుందని జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఈ సంఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని నిందితుడిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకునేలా ప్రభుత్వానికి సిఫారసు చేశారన్నారు. అవసరమైతే బద్వేలుకు వచ్చి ఆ కుటుంబాన్ని పరామర్శించే అవకాశం ఉందని తెలిపారు. వీరివెంట నియోజకవర్గ సమన్వయకర్త బసివిరమేష్, దద్దం నాగార్జున, ఈశ్వర్‌రెడ్డి, తరుణ్, శ్రీకాంత్ రెడ్డి, మనోహర్, చిన్ని సుబ్బారావు, వెంకటసుబ్బయ్య, బాసికాల శ్రీను, సాయి, తదితరులు పాల్గొన్నారు.

మందు బాబుల ఆగడాలకు అడ్డుకట్ట వేసేదెవరు..

ఖాజీపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

ఖాజీపేటలో ప్రభుత్వం రెండు మద్యం షాపులకు అనుమతినిచ్చింది. ఇందులో ఒక మద్యం దుకాణం ఒక్కి లేరు బ్రిడ్జి ఒడ్డున ఉండగా ఇంకొకటి మెయిన్ రోడ్డులో జనావాసాల, వివిధ దుకాణాల మధ్యన ఉంది. ఈ షాపులో మద్యం కొన్న మందు బాబులు అక్కడే ఫుల్లుగా తాగి పక్కనే ఉన్న ఇళ్ల వద్ద సృహ కోల్పోయి పడిపోతూ, పక్కనే ఉన్న దుకాణాల వద్ద వాంతులు చేసుకుంటూ ఇదేంటి అని అడిగిన ఇళ్ల యజమానులు, దుకాణాల యజమానులపైకి గొడవలకు సైతం పాల్పడుతున్న ఘటనలు జరుగుతున్నాయి. దీంతో సమీపంలోని ఇండ్ల, దుకాణాల యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఇక్కడి ప్రజలు మా ఆవాసాల వద్ద దుకాణాల వద్ద మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దు అంటూ ఉన్నతాధికారులని కలిసి వినతిపత్రం సమర్పించినా చర్యలు శూన్యం. పోలీసు శాఖ దయ ఉంచి కొనుగోలు చేసిన మద్యాన్ని షాపు వద్ద తాగకుండా చూడాలని చుట్టుప్రక్కల ప్రజలు కోరుతున్నారు.

పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన దిశా డీఎస్పీ రమాకాంత్

ముద్దనూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

ముద్దనూరు అప్డేట్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు సోమవారం నాడు జమ్మలమడుగు ఇన్చార్జ్ దిశ డీఎస్పీ రమాకాంత్ తనిఖీ చేపట్టారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యను వెంటనే పరిష్కరించాలని సీఐ దస్తగిరికి తెలిపారు. పోలీస్‌స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా మండలంలోని ఫ్యాక్షన్ గ్రామాలు, సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మైనుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

ముద్దనూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

ముద్దనూరు మండల పరిధిలోని సోంపల్లి గ్రామంలో ఆదివారం పాతకక్షలు మనసులో పెట్టుకొని ఇరు వర్గాల వారు కట్టెలతో దాడి చేసుకొని తీవ్ర గాయాలై చికిత్స పొందుతున్న ఘటన విధితమే. సీఐ దస్తగిరి ఆదేశాల మేరకు సోమవారం నాడు ఇరు వర్గాల వారికి స్థానిక ఎస్ఐ మైనుద్దీన్ ఇలా పాత కక్షలు మనసులో పెట్టుకొని శాంతి భద్రతలకు విఘాతం కలిగించి గొడవలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎవరైనా మండలంలో శాంతి భద్రతల దృష్ట్యా వారి సమస్యలు ఏమైనా ఉన్నా తమ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం : విఆర్‌డియస్

వీరబల్లి, అక్టోబర్ 21,ప్రభాతవవార్త :

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎస్‌డికేఆర్ డిగ్రీ మరియు పీజీ కళాశాల డైరెక్టర్ రవిశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నెహ్రూ యువ కేంద్రం విఆర్‌డియస్ సంస్థ సంయుక్తంగా స్థానిక ఎస్డీకేఆర్ డిగ్రి మరియు పీజీ కళాశాలలో యువతకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ రవిశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలతో జరిగే నష్టాలను వివరించారు. డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. చదువుకునే వయస్సులో యువత చెడు వ్యసనాల బారిన పడకుండా క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. అనంతరం విఆర్‌డియస్ సుంరేంద్రా రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల ఆరోగ్యాలను నిర్వీర్యం చేస్తూ ఎంతో మంది జీవితాలు మద్యలోనే ఆరిపొతున్నయని తెలిపారు. ఈ కార్యక్రమమంలో కళాశాల అధ్యాపకులు నాగయ్య,గీత, అంజలి, శ్రీను, కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

మా గ్రామంలో బ్రాంది షాపు వద్దు బాబోయ్

సిద్దవటం, అక్టోబరు 21, ప్రభాతవార్త:

సిద్దవటం మండలం ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ సాయినగర్ గ్రామంలో మద్యం షాపు నియమించవద్దని ఆ ప్రాంత మహిళలు సోమవారం మండల కేంద్రమైన సిద్దవటంలో ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌కు వినతిపత్రం సమర్పించారు. నూతన మద్యం పాలసీ ద్వారా సాయినగర్‌లో గృహాల మధ్య మధ్యం షాపు ఏర్పాటు చేయడం వల్ల తప్ప తాగి గ్రామాల్లో సమస్యలు వస్తాయని నియమ నిబంధనల ప్రకారం మద్యం షాపు నియమించాలని మా గ్రామంలో మద్యం షాపు వద్దు బాబోయ్ అంటూ మహిళలు ఆక్రోశం వ్యక్తం చేశారు. సీఐ రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు సిద్దవటం మండలంలో 5 మద్యం షాపులు ఉన్నాయని ఎండోమెంట్ పరిదిలో ఉన్న గుడికి, పాఠశాలకు వంద మీటర్లు దాటి మద్యం దుకాణం ఉండాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండాలని గ్రామాల్లో బెల్టుషాపులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఉప్పరపల్లె సాయినగర్‌లో మద్యం దుకాణం గృహాల మధ్య ఏర్పాటు చేశారని ఆ ప్రాంత మహిళలు తెలిపారని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండాలని నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ బాషా పాల్గొన్నారు.

హాస్టల్, చిల్డ్రన్ హోం, ఓల్డేజ్ హోం తనిఖీ

కడప లీగల్, అక్టోబరు 21, ప్రభాతవార్త:

ఏపీ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబా ఫకృద్దీన్ నందిమండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం, సి.కె. దిన్నె మండలం ప్రకాశంపల్లెలో గల ఆశా నిలయం ప్రత్యేక స్కూలు, బాలురు, బాలికలు చెన్నూరు మండలం ఉప్పరపల్లెలో గల మెర్సీ హోం కరుణాలయంను, వల్లూరులో గల కృపా ఓల్డేజ్ హోం కరుణాలయంను, వల్లూరులో గల కృఫా ఓల్డేజ్ హోం, చెన్నూరులో గల సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేయడం జరిగింది. వంట శాలను, వసతి గదులను, డైనింగ్ హాలును, స్టోర్ రూంను పరిసరాలను పరిశీలించారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నెంబర్ 15100, తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, కడప నిర్వాహకులు పాల్గొన్నారు.

భూమి విషయంలో దళితులపై అగ్రవర్ణాల దాడి

- పలువురికి గాయాలు - కేసు నమోదు చేసిన పోలీసులు

ఓబులవారిపల్లె, అక్టోబరు 21, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం పెద్ద ఓరంపాడు పంచాయతీలోని పెరుమావారిపల్లి అర్జునుడు పెద్దఓరంపాడు రెవెన్యూ పొలానికి చెందిన భూమి గత కొంత కాలంగా దళితులు భూములు చదును చేసుకొని ఉండడంతో పలుమార్లు ఇదే భూమి విషయవమై పంచాయతీ జరిగాయి. సోమవారం భూమిలో పనులు చేస్తుండగా హద్దుల విషయంలో మాట మాటా పెరిగి గొడవకు దిగడంతో కర్రలతో దాడులు చేసినట్లు తెలుస్తోంది. ప్రథమ చికిత్స కోసం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి విచారించి న్యాయమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై మహేష్ నాయుడు తెలిపారు.

నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటాం

బద్వేలు, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న కడప ఎమ్మెల్యే

బద్వేలు పట్టణంలో ఇంటర్మీడియట్ చదువుతున్నమైనర్ బాలిక దస్తగిరమ్మపై జరిగిన సంఘటన అమానుషమని ఈ సంఘటనకు పాల్పడిని నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటుందని కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. సోమవారం దస్తగిరమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారికి అండగా ఉంటామని లక్ష రూపాయలు నగదు అందజేశారు. ప్రభుత్వం నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటుందని, ఇలాంటి సంఘటనల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. ఆడబిడ్డ తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా ఉంటూ పిల్లలను చూసుకుంటూ ఉండాలని ఇలాంటి సంఘటనలపై సమాజంలో చైతన్యం రావాలని అపుడే వీటిని అరికట్టవచ్చన్నారు. ఆ మానవమృగాన్ని కఠినంగా శిక్షించడం జరుగుతుందని ప్రేమపేరుతో నయవంచనకు గురిచేశారని, ఈరోజు జరిగిన సంఘటన పట్ల రాజకీయం చేస్తూ మాట్లాడుతున్నారని, ఆ కుటుంబానికి చేదోడు, వాదోడుగా ఉండాలి తప్ప రాజకీయాలు మాట్లాడడం సమంజసం కాదని, గత 5ఏళ్లలో మహిళలపై ఎన్ని దారుణాలు జరిగాయో గుర్తుకు రాలేదా, పులివెందులలో మహిళపై దారుణమైన ఘటన చోటు చేసుకుంటే అప్పటి ముఖ్యమంత్రి ఏం చేశారని ప్రశ్నించారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరడం జరిగిందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో ఆడపిల్లలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వంఅన్నిరకాల చర్యలు తీసుకుంటుందని ఇలాంటి సంఘటన బాధాకరమని, పోలీసులు కూడా ఇప్పటికే అన్ని ఆధారాలు సేకరించడం జరిగిందని, త్వరితగతిన కేసును పూర్తిచేసి కఠిన శిక్ష పడేలా తీసుకోవడం జరుగుతుందన్నారు. వీరివెంట టీడీపీ యువనేత రితేష్‌కుమార్‌రెడ్డి, రాగిమాను ప్రతాప్‌కుమార్, వెంగళరెడ్డి, కొంకుల రాంబాబు, రవి,సింగసాని విజయ్‌కుమార్, పీవీఎన్. ప్రసాద్, సురేంద్ర ఉన్నారు.

అశ్రద్ధ చూపరాదు

రాయచోటి, అక్టోబరు 21, ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించిన అర్జీను పరిష్కరించడంలో ఎలాంటి అశ్రద్ధ చూపరాదు. నాణ్యతే ప్రామానికంగా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జేసీ ఆదర్శ రాజేంద్రన్, డీఆర్వో సత్యనారాయణరావు ఆర్డీవో రంగస్వామి, ఎస్డీసీ రామసుబ్బయ్య ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వం నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఇచ్చింది. ప్రజలు తమ బాధలు చెప్పుకోవడానికి ఏకైక మార్గం ఈ వేదిక. ఈ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలి. సమస్య పరిష్కారానికి సంబంధించి ప్రతి శాఖ స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ) తరచుగా తమ శాఖకు సంబంధించి ఎలాంటి సమస్యలు వస్తాయి, దాని పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు ఏమిటి, అది ఏ స్థాయిలో పరిష్కరించడానికి అవకాశం ఉంది, దరఖాస్తుదారులతో మాట్లాడాలి, క్షేత్ర స్థాయిలో విచారణ చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలి. ఇందుకు నిర్దిష్ట కాల పరమితి దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఒక వేళ కోర్టు పరిదిలో ఉంటే అందుకు తగిన చర్యలు తీసుకోవడం చేయాలి. అర్జీలు బియాండ్ ఎస్ఎల్‌ఏ పరిధిలోకి వెళ్లకుండా నిర్ణీత కాల వ్యవధిలోపు నాణ్యతగా పరిష్కరించాలి. పెండింగ్ దరఖాస్తులు రీ ఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

పోలీసు అమరవీరుల ధైర్యం, నిబద్ధత అంకిత భావాల వల్లనే సురక్షితమైన సమాజం

రాయచోటి, అక్టోబరు 21, ప్రభాతవార్త:

పోలీసు అమరవీరుల ధైర్యం, నిబద్ధత అంకిత భావాల వలన సురక్షితమైన సమాజం నిర్మించబడిందని జిల్లా కలెక్టర్ శ్రీదర్ చామకూరి పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా సోమవారం ఉదయం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అమరులైన పోలీసు వీరులకు కలెక్టర్, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటా అక్టోబరు 21న లడక్ సరిహద్దులో కాపలాగా ఉన్న 10 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లను చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి తమ ప్రాణాలను కోల్పోయారని అందులో భాగంగా అక్టోబరు 21 ఏటా పోలీసు సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామని వారి త్యాగాలను కొనియాడారు. అనంతరం పోలీసు అమరవీరుల కుటుంబాలకు కుట్టు మిషన్లు, సైకిళ్లు తదితర వస్తువులను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ అందించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షులు సాయి లోకేష్, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, రాయచోటి ఆర్డీవో రంగస్వామిలు పాల్గొని అమరవీరులకు ఘన నివాళి అర్పించారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలని కొవ్వొత్తుల ర్యాలీ

కాశినాయన, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

బద్వేలు పట్టణంలో ఇంటర్మీడియట్ చదువుతున్నమైనర్ బాలిక దస్తగిరమ్మపై అమానుషంగా పెట్రోలు పోసి కాల్చి చంపిన నిందితుడు విష్ణుష్‌ను కఠినంగా శిక్షించాలని సోమవారం పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుంచి బస్టాండు వరకు మదర్ థెరిస్సా ఫౌండేషన్ చైర్మన్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, ప్రగతిఫౌండేషన్ చైర్మన్ ప్రగతి శ్రీనివాస్, శ్రీరామసాయి సేవా సమితి ఆధ్వర్యంలో రాజకీయాలకు అతీతంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం

పెండ్లిమర్రి, అక్టోబరు 21, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలంలోని మండల వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయాధికారి జీపీ ఓబులేసు గ్రామాల రైతు సేవా సహాయకులతో సోమవారం ఉదయం సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్షన్ 6, 7(1) ప్రకారం సమాచార హక్కుకు దరఖాస్తు చేసుకున్న వ్యక్తికి కనీసం 30 రోజుల్లో సమాచార హక్కు కింద ఆ వ్యక్తికి పూర్తి సమాచారం అందించాలని రైతు సేవా సహాయకులకు తెలిపారు. అలాగే సమాచార హక్కు చట్టం గురించి సిబ్బందికి పూర్తి శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రతి గ్రామ రైతు సేవా కేంద్రంలో సమాచార హక్కు గురించి ఉంటుందని ఏ రైతన్న అయిన సమాచార హక్కు చట్టం కింద అడిగితే రైతన్నలకు పూర్తి సమాచారం అందించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి జీపీ ఓబులేసు పేర్కొన్నారు.

పొలతల పుణ్యక్షేత్రంలో రోడ్డు ప్రమాదం

పెండ్లిమర్రి, అక్టోబరు 21, ప్రభాతవార్త:

కమలాపురం నియోజకవర్గం శ్రీ పొలతల పుణ్యక్షేత్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పెండ్లిమర్రి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన మిథున్‌రెడ్డి పొలతలలో దైవదర్శనం అనంతరం ముందు వైపు వెళ్తున్న ట్రాక్టర్‌ను ఓవర్ టేక్ చేసి ముందుకు వెళ్లిన వెంటనే బైక్ అదుపు తప్పి ట్రాక్టర్ కింద పడి తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. శవ పరీక్ష నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించడం జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జవాన్ మృతదేహానికి అశ్రునివాళులర్పించిన మాజీ మంత్రి డిఎల్.

బ్రహ్మంగారిమఠం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

బ్రహ్మంగారిమఠం మండలం పాపిరెడ్డిపల్లె గ్రామ నివాసి కొడవటిగంటి రాజేష్ పార్థివ దేహానికి సోమవారం మాజీ మంత్రి డిఎల్. రవీంద్రారెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అమరవీరుల దినోత్సవం రోజు ఇలాంటి దురదృష్టకరమైన వార్త వింటానని అనుకోలేదన్నారు. రాజేష్ కుటుంబీకులతో నాకు చాలాకాలం నుండి పరిచయం ఉందని, ఒక నిబద్ధత కలిగినటువంటి జవాన్‌ను కోల్పోవడం మన దురదృష్టకరమని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుని ఆయన భార్యకు ఉద్యోగం కల్పించాలని ఆయన కోరారు.

మానవత్వాన్ని చాటుకున్న రితేష్‌రెడ్డి

బద్వేలు అర్బన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

ప్రేమోన్మాది విష్ణుష్ చేతిలో మృతి చెందిన దస్తగ

ఎస్ఐని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎస్ఐని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

మదనపల్లెక్రైం, అక్టోబర్ 21 ప్రభాతవార్త :

జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు రాజేష్, ఎంఎస్సి మండల అధ్యక్షులు సుధాకర్, మండల అధ్యక్షులు అయ్యప్పలు ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ఎస్ఐ వెంకటసుబ్బయ్యను దుష్యాలవతో సన్మానించి, మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. తహశీల్దార్‌ను కలసి ప్రతినెలా ఎస్సి కాలనీల్లో నిర్వహించాల్సిన సివిల్‌రనైట్స్ కార్యక్రమాన్ని నిర్వహించాలని, మానిటరింగ్ సమావేవంను నిర్వహించాలని తెలిపారు. వీటికి తహశీల్దార్ స్పందించి తక్షణమే పరిష్కారంకు చర్యలు తీసుకొంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో విశ్వనాథ్, వాసు, గంగాధర్, భాస్కర్, లక్ష్మీపతి, మణి, శంకర్, బన్ని, మనోహర్, శివ, రవి తదితరులు పాల్గొన్నారు.

మండలంలో భారీగా భూ ఆక్రమాలు

కూటమి సభ్యులు ఆరోపణ

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మదనపల్లె, అక్టోబర్ 21 ప్రభాతవార్త :

తంబళ్లపల్లె నియోజకవర్గం కురబలకోట మండలంలో భారీగా భూ ఆక్రమాలు జరిగినట్లు టిడిపి, జనసేన, బిజెపి కూటమి సభ్యులు ఆరోపించారు. సోమవారం కురబలకోట తహశీల్దార్ తపశ్వనికి వినతిపత్రం అందజేశారు. గడిచిన ఐదుఏళ్ళు వైసిపి పాలనాకాలంలో కురబలకోట మండలంలో అనేక భూ ఆక్రమాలు జరిగాయని అదే తంతు ఇప్పుడు కూడా కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా అంగళ్ళు, కురబలకోట పంచాయితీల్లో భూములు ధరలు బాగా పెరగడంతో కొందరు భూ బకాసురుల మాఫియా డికేటి భూములు, వంక, పొరంబోకు స్థలాలపై పడిందని ఈ స్థలాల్లో లేవుట్లు వేసి విక్రయిస్తున్నట్లు వెల్లడించారు. కేవలం ఈ రెండు పంచాయితీల్లోనే కాకుండా మండలంలోని ఇతర పంచాయితీల్లోనూ ఇలాంటివి చాలానే ఉన్నాయని ఇవి ఆత్రమే కాకుండా గత వైపిసి ప్రభుత్వ హాయాంలనో పేదల పేరుతో మంజూరు చేసిన ఇంటిపట్టాలు అర్హులకు కాకుండా అనర్హులకు ఎక్కువ లబ్ది చేకూర్చినట్లు ఆరోపించారు. కంటేవారిపల్లె, ముదివేడు, తెట్టు, అమ్మచెరువుమిట్టతో పాటు ఇతర లేవుట్లలో ఇచ్చిన ఇంటిపట్టాలపై సమగ్ర విచారన జరపాలని, ప్రభుత్వ, డికేటి భూములు, వంక, రస్తా, పొరంబోకు, స్థలాల్లోని లేవుట్లను తొలగించి ఆ భూములను ప్రభుత్వ స్వాధీనం చేయాలని కోరారు. తెట్టులో గతంలో ఉన్న కుమ్మరిగుంతులు చెరువును చదునుచేసి ప్లాట్లు వేసి విక్రయించగా, దిగువ బోయపల్లె, అంగళ్ళు, కురబలకోట, కంటేవారిపల్లె, సర్కారుతోపు, అమ్మచెరువుమిట్ట, ప్రాంతాల్లో అన్యాక్రాంతమైన భూములపై అధికారులు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో టిడిపి సీనియర్ నాయకుడు జంగా రాఘవరెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఒట్టికొండ రెడ్డిశేఖర్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రాజారెడ్డి, జనసేన మండల కన్వీనర్ మనోజ్, శివారెడ్డి, శ్రీనివాసులు, రామ్మూర్తి, జీవరత్నం, చలపతి, భాను తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలతో తల్లటిల్లుతున్న

రైల్వేకోడూరు,అక్టోబర్ 21,ప్రభాతవార్త:

మండలంలోని వివి కండ్రిక గ్రామం నందు మైనింగ్ చేయాలనే ఉద్దేశంతో సకల ప్రభుత్వ నిబంధనలను చేపట్టీ మైనింగ్ 200 ఎకరాలలో తవ్వకాలు ప్రారంభిస్తే అప్పటినుండి ఇప్పటివరకు దాదాపు 22 సంవత్సరాలు పలు రెవెన్యూ అధికారుల లీలలతో తాను ఆర్థికంగా పూర్తిగా చితికిపోయినట్లు కోడూరు పట్టణానికి చెందిన గద్దలరేవుపల్లి కృష్ణంరాజు సోమవారం రైల్వేకోడూరు తాసిల్దార్ మెహబూబ్ చాంద్‌కు వినతి పత్రాన్ని అందజేసి, విలేకరుల వద్ద విలపించారు. అప్పటి ముఖ్యమంత్రులు మారారని అందరికీ వినతులను తెలియజేసిన ఏ ఒక్కరు తనకు సహాయం చేసే ధోరణే లేకుండా పోయిందన్నారు. ఈ భూముల్లో మైనింగ్ కోసం తన యావదాస్తిని ఖర్చు చేసి ఎటువంటి వ్యాపారం చేయలేక పూర్తిగా కుదిలి పడిపోయానన్నారు. అప్పట్లో తనకు కేటాయించిన 300 ఎకరాలలో అప్పటి రెవెన్యూ అధికారులు రాజకీయ నాయకులు కుమ్మక్కై ఎస్సీ ఎస్టీలకు పట్టాలు ఇచ్చి 20 సంవత్సరాలు మామిడి చెట్లను సాగు చేస్తున్నారని,ఇక తనకు ఏమి చేయాలో దిక్కుతోచక ప్రస్తుతం రైల్వేకోడూరు నూతనంగా వచ్చిన తాసిల్దార్‌కు వినతి పత్రాన్ని ఇచ్చానని అన్నారు.ముఖ్య తన మైనింగ్ రెన్యువల్ల ఎన్నో లక్షలు ఖర్చు చేశానని ఏ అధికారి తన బాధను అర్థం చేసుకోక,పలు రకాల ఇబ్బందులకు గురి చేశారని ప్రస్తుతం నూతనంగా ఉమ్మడి ప్రభుత్వం వచ్చిందని అయితే వారికి కూడా వినతి పత్రాలను అందజేసి న్యాయం చేస్తారని ఆశిస్తున్నాని,ప్రస్తుతం కోడూరు తాసిల్దార్ కు తన వినతి పత్రం అందజేశానని దీని పై సమగ్రంగా విచారణ చేసి తప్పక న్యాయం చేస్తానని ఆమె అన్నట్లు కృష్ణంరాజు విలేకరులకు తెలిపారు.

శాంతిభద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసులందరికీ జోహార్లు

సిద్దవటం, అక్టోబరు 21, ప్రభాతవార్త:

పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేనిదని 11వ ఏపీఎస్పీ బెటాలియన్ ఇన్‌ఛార్జి కమాండెంట్ డి.నాగేశ్వరప్ప తెలిపారు. బోటాలియన్‌లో సోమవారం జరిగిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవానికి ఇన్‌ఛార్జి కమాండెంట్ నాగేశ్వరప్ప ముఖ్య అతిథిగా విచ్చేసి బెటాలియన్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి అమరులైన పోలీసు వీరులకు ఘనంగా నివాళులను అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబరు 21న పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. యూనిఫాం ధరించి, దేశానికి ఎసేవ చేస్తున్న వారి సేవలను గుర్తించుకోవడానికి అక్టోబరు 21న పోలీసు సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. రాష్ట్రంలోని పోలీసు శాఖ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భద్రతకు భరోసా కల్పించడంలో చట్టాలను పరిరక్షించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తోందన్నారు. దేశభద్రతల పరిరక్షణలో 11వ ఏపీఎస్పీ బెటాలియన్‌కు చెందిన శామ్యూల్, రమేష్‌లు ప్రాణాలు కోల్పోయి అమరులయ్యారని వారితో పాటు ఈ ఏడాది దేశవ్యాప్తంగా అమరులైన 216 మంది పోలీసు అమరవీరులందరికీ జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు థియోఫిలాస్, ఆర్ఐలు అలీబాషా, కేవీ రమణ, సీఆర్‌కే రాజు, టి.శ్రీనివాసరావు, గోవిందరాజు, రేంజర్ కళావతి, బెటాలియన్ యూనిట్ ఆసుపత్రి వైద్యాధికారి దివ్యరాణి, ఆర్ఎస్సైలు బెటాలియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌డే కార్యక్రమానికి విశేష స్పందన

కలికిరి, అక్టోబరు 21, ప్రభాతవార్త:

కలికిరి తహసీల్దారు కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డే కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మండలంలోని 14 గ్రామ పంచాయతీలలోని ప్రజలు పలువురు తహసీల్దారు మహేశ్వరీ భాయ్‌కి వినతిపత్రాలు సమస్యలపై సమర్పించారు. తహసీల్దారు స్పందించి సంబంధిత వీఆర్ఓలను పిలిపించి అక్కడికక్కడే రెవెన్యూ సమస్యలను పరిష్కరించారు. కలికిరి పంచాయతీ చిన్నమాలపల్లెకు కేటాయించిన స్మశాన వాటిక స్థలం దురాక్రమణకు గురవుతున్నదని ఆ స్థలాన్ని ఆక్రమించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని తహసీల్దారుకు ఫిర్యాదు చేశారు. స్పందించిన తహసీల్దారు స్మశాన వాటిక స్థలాన్ని స్వయంగా పరిశీలించి దురాక్రమణ కాకుండా చూస్తానని దళితులకు హామీ ఇచ్చారు. అలాగే మేడికుర్తి పంచాయతీ నుంచి రెవెన్యూ సమస్యలపై ఫిర్యాదు రాగా వాటిని సంబంధిత అధికారులను ఆదేశించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తహసీల్దారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం సర్వేయర్ రెడ్డప్ప, కలికిరి మండలం హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్‌రెడ్డి, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ దినోత్సవ ర్యాలీ విజయవంతం

కలికిరి, అక్టోబరు 21, ప్రభాతవార్త:

కలికిరిలో సోమవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ ర్యాలీ కార్యక్రమం విజయవంతం అయిందని కలికిరి సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి తెలిపారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా కలికిరి రైల్వే వంతెన నుంచి కలికిరి 4 రోడ్ల కూడలి వరకు కలికిరి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, శ్రీనివాస జూనియర్ కళాశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. పోలీసు అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు రాజేంద్రప్రసాద్, కొండప్ప, కానిస్టేబుళ్లు గిరి, జిలానీబాషా, వెంకట సిద్దులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేడే కలికిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

కలికిరి, అక్టోబరు 21, ప్రభాతవార్త:

కలికిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 22వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో భానుమూర్తిరావు తెలిపారు. సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు హాజరై విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు.

సమస్య ఒకచోట - చర్యలు ఇంకోచోట

వీరబల్లి, అక్టోబర్ 21,ప్రభాతవవార్త :

మండల కేంద్రంలో మురుగు సమస్యలు ఒక చోటుంటే సంబంధిత శాఖల అధికారుల స్పందన చర్యలు ఇంకో చోట చేపట్టడం ఆశ్చర్యకరం. సోమవారం వార్త దినపత్రికలో "దారి చూపని దొరలు - రోడ్డెక్కిన మురుగు" అన్న వార్తకు పంచాయితీ శాఖాధికారులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఎంతో కాలంగా పల్లెల్లో ప్రజా సమస్యలు, పారిశుద్ధ్యం పనుల పట్ల పట్టించుకోకుండా నిద్రావస్థలో ఉన్న పంచాయితీ అధికారులు సోమవారం ఒకసారిగా ఉలికిపడిలేచిన ట్లైంది. ఈ మత్తులో నిద్ర లేచిన అధికారులకు సమస్య ఎక్కడుందో చర్యలు ఎక్కడ చేపట్టాలో అన్నది కూడా తెలియకుండా నిద్రమత్తులోనే తూగుతూ ఉలికిపడి లేచిన ఆ అధికారులు కార్యాలయంలో ఉన్నకాడికి బ్లీచింగ్ పౌడర్ తీసుకెళ్లి అక్కడక్కడా చల్లి చేతులు దులుపుకున్నారు. అయితే ప్రధానంగా మండల కేంద్రమైన వీరబల్లి మెయిన్ రోడ్డులో నిత్యం క్షణం తీరిక లేకుండా జనం తిరిగే ప్రాంతం పోలీస్ స్టేషన్, బ్యాంకు శాఖ వద్ద ఉన్న మురుగును ఆపరిశుభ్రత పట్ల చర్యలు తీసుకోవాల్సిన పంచాయితీ శాఖాధికారులు అటువైపు ప్పందించి చూసిన పాపాన పోలేదు. సాధారణంగా పోలీసులు ఉన్న ప్రాంతంలో ఆ చుట్టూ ఉన్న ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉండవనే అనుకుంటారు. కానీ వీరబల్లి మండల కేంద్రంలో వీరి చెంతనుంటేనే సమస్యలు చుట్టుముడుతాయని పట్టించుకునే అధికారులు కూడా లేరని ప్రజలు అనుకుంటుండడము విశేషం. దీనికి తగ్గట్టుగానే పంచాయితీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకుండా ఆ కార్యాలయాల ముంగిటరు ఉన్న అపరిశుభ్రతను పట్టించుకోకపోవడమే నిదర్శనం.

చిన్న ఉద్యోగాలు రోష్టర్ విధానంలోనే జరిపించండి

వీరబల్లి, అక్టోబర్ 21,ప్రభాతవవార్త :

మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, వైనార్టీలు ఎక్కువగా ఉన్నారని, వారికి అందాల్సిన ఫలాలు వారికి అందించడంలో అధికారులు చొరవ తీసుకోవాలని ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు, తలొగ్గకుండా ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ లకు న్యాయం చేయాలని మండల జనసేన అధ్యక్షుడు జయరామయ్య తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని తాహశీల్దార్‌కు, ఎంపీడీఓకు, ఎంఈఓలకు వారి వారి కార్యాలయాల్లో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎస్సీ, ఎస్టీ, బిసి,మైనార్టీ లు ఎక్కువగా ఉన్నప్పటికీ ఇంకా అనగదొక్కబడే విధంగానే ఉన్నారని ఆవేధన వ్యక్తం చేశారు. మండల సమావేశాలకు అందరితో పాటు తమను కూడా పిలవాలని తెలిపారు. ముఖ్యంగా చిన్న చిన్న ఉద్యోగాలు మండలంలో ఏర్పడితే వాటి భర్తీకి రోష్టర్ విధానంలో మరియు ఉద్యోగాలకు ఇచ్చిన నిబంధనలను పాటించి ఎలాంటి రాజకీ ప్రలోభాలకు తలగ్గకుండా సంబంధిత అధికారులు వారికి రావాల్సిన రిజర్వేషన్ కోటాను అమలు చేసి ఉద్యోగాలు భర్తీ చేసి న్యాయం చేయాలని కోరారు. ఇలాంటి రోస్టర్ పద్ధతులను రిజర్వేషన్ కేటగిరీలను తుంగలో తొక్కి రాజకీయ నాయకుల సిఫారసుల లేఖలకు ప్రలోభాలకు తలొగ్గి పేదలకు అన్యాయం చేస్తే సహించేది లేదని ఎలాంటి పోరాటాలకైనా వెనుకాడమని ఆయన వినతి పత్రం ద్వారా హెచ్చరించారు. మండలంలో ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు ఓట్లు వేయించుకునేందుకు తప్ప పనులు చేయించుకునేందుకు పనికి రారని వీళ్లను చూపే లబ్ది పొందుతున్నారన్నారే తప్ప ప్రజలకు సేవ చేయలేదని వారికి రావాల్సిన ఫలాలు వారికి అందించకుండా వారిపైనే పెత్తనం చెలా యిస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. మారుమూల మండలం అయినందున అభివృద్ధికి నోచుకోలేక పోయినప్పటికీ చేపట్టే పనులలో ఆయా గ్రామాలలోని వారికి అవకాశం అందించి వారికి ఆర్థికంగా చేదోడు వాదోడుగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిసి సెల్ కన్వినర్ వీరబల్లి సాంబయ్య, చెనగాని రామ్మోహన్, చెనగాని ప్రభాకర, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ గ్రామసభలు

పీలేరు, అక్టోబరు 21 ప్రభాతవార్తః

ఈనెల 23 నుంచి మండలంలో రీసర్వే పూర్తైన 5 రెవెన్యూ గ్రామాలలో భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ గ్రామసభలను నిర్వహించనున్నట్లు తహశీల్దారు భీమేశ్వరరావు తెలిపారు. సోమవారం స్థానిక తహశీల్దారు మాట్లాడుతూ మండలంలోని ఆవువారిపల్లె, మద్దెలచెరువుపాలెం, కావలిపల్లె, జాండ్ల, అగ్రహారం గ్రామాల్లో భూముల రీసర్వే పనులు పూర్తైయ్యాన్నారు. ఈఐదు గ్రామాల్లో భూ వివరాలపై రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరించడం కోసం తహశీల్దారు ఆధ్వర్యంలో డిటీ, మండల సర్వేయరు, గ్రామ రెవెన్యూ అధికారి గ్రామ సర్వేయర్‌తో కూడిన అధికారుల బందంతో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

ప్రజా పంపిణీ సవ్యంగా జరగాలి

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు భీమేశ్వరరావు

పీలేరు, అక్టోబరు 21 ప్రభాతవార్తః

ప్రభుత్వ నిబంధనలు మేరకు ప్రజా పంపిణీ సవ్యంగా జరగాలని తహశీల్దారు భీమేశ్వరరావు తెలిపారు. సోమవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో మండల డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ నెలలో పంపిణీ చేయగామిగిలిన నిత్యావసర వస్తువులను నిల్వలను తిరిగి సివిల్ సప్లయి గోదాములో అప్ప చెప్పాలని స్పష్టం చేశారు. అవకతవకలకు పాల్పడితే కేసులు తప్పవని హెచ్చరించారు. సమస్యలు ఏవైనా ఉంటే తమ దష్టికి తీసుకురావాలన్నారు. ఎండీయూ ఆపరేటర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఎండీయూ వాహనాలు నడిపితేనే వేతనాలకు సిఫారసు చేస్తామని వాహనాలు నడపని వారికి ఆనెలసరి వేతనాలు సిఫారసు చేయబోమని ఆయన స్పష్టం చేశారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత డీలర్లు, ఎండీయూ వాహనదారులపై ఉందని స్పష్టం చేశారు. నెలకో సారి నిర్వహించే డీలర్ల సమావేశానికి తప్పకుండా హాజరు కావాలని డీలర్లకు తహశీల్దారు సూచించారు. రానివారికి నోటీసులు జారీచేస్తామని ఆయన హెచ్చరించారు. సీనియర్ చౌకదుకాణ డీలర్ సహదేవయ్య మతిపట్ల అధికారులు డీలర్లు మౌన సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ డీటీ ఫజురుల్లా,డీలర్లు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

పీలేరు, అక్టోబరు 21 ప్రభాతవార్తః

భోజనాన్ని తనిఖీచేస్తున్న న్యాయమూర్తి

పీలేరు 11వ అదనపు జిల్లా జడ్జి ఎ. మమేష్ పట్టణంలోని పలు ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తనికీచేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా కోర్టు సూచనలతో న్యాయమూర్తి మహేష్ సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ప్రధాన ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా న్యాయమూర్తి విద్యార్థులను అడిగి మధ్యాహ్న భోజనం స్థితిగతులపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు ఆదేశించారు. అలాగే పిల్లలు చదువుతో పాటు ఆటల్లోను రాణించాలని తెలియజేశారు. ఎంఈఓ, పాఠశాల హెచ్ఎంలతో మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ చదువుపై సూచనలు సలహాలు చేశారు. ఈకార్యక్రమంలో ప్రముఖన్యాయవాధి షౌకత్ అలీ, హెచ్ఎం సురేంద్రరెడ్డి, ప్రభుత్వ హైస్కూల్ హెచ్ఎం నటరాజన్, వలంటరీలు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య

మదనపల్లెక్రైం, అక్టోబర్ 21 ప్రభాతవార్త :

ఒంటరి జీవితంపై విరక్తి చెందిన మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొన్నట్లు మదనపల్లె రెండవ పటటణ ఏఎస్ఐ రమణ తెలపారు. పట్టణంలోని అమ్మచెరువుమిట్టలో కాపురం ఉండే లేట్ రమణ భార్య గంగులమ్మన(45) భర్త పదేళ్ళ క్రితం చనిపోవడంతో అప్పటి నుంచి ఒంటరిగా జీవనం సాగిస్తోంది. దీంతో ఒంటరి జీవితంపై విరక్తి చెందిన ఆమె ఇంట్లో ఉన్న మోల్డింగ్ కమ్మికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసకుంది. స్థానికులు గుర్తించి రెండవ పట్టణ పోలీసులకు సమాచారం అందించడంతో సిఐ రామచంద్ర ఆదేశాలకు ఏఎస్ఐ రమణ ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహానికి పంచనామా నిర్వహించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

హత్యకేసులో నిందితులు అరెస్టు

వివాహేతర సంబంధం అనుమానంతోనే హత్య

హత్యకేసులో నిందితుల అరెస్టు వివరాలు వెల్లడించిన డిఎస్పి

మదనపల్లెక్రైం, అక్టోబర్ 21 ప్రభాతవార్త :

జిల్లాలో సంచలనం కలిగించిన కురబలకోటకు చెందిన చింతకాయల వ్యాపారి వేంలప్లి ఖాదర్‌బాషా హత్య కేసు నిందితులను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. మదనపల్లె డిఎస్పి కొండయ్యనాయుడు, రూరల్ సిఐ రమేష్, ముదివేడు ఎస్ఐ దిలీప్‌కుమార్‌లు తెలిపిన మేరకు వివరాలిలావున్నాయి. కురబలకోటకు చెందిన నూర్‌బాషా సులేమాన్(44) గత 14ఏళ్ళుగా కువైట్‌లో డ్రైవర్‌గాపనిచేస్తూ ఉన్నాడు. సులేమాన్ భార్య కురబలకోటలో ఉంటూ స్థానికంగా ఉన్న తన వ్యవసాయ భూమిని జీతగాడు వేంపల్లి ఖాదర్‌బాషాతో వ్యవసాయ పనులు చేయించేది. సులేమాన్ భార్యతో ఖాదర్‌బాషా అక్రమ సంబంధం ఉందన్న పుకార్లు ఉండడంతో ఆగ్రహం పెంచుకున్న సులేమాన్ కురబలకోటలో ఉండే తన మేనల్లుడు కల్లూరి అబ్దుల్ రహీం అనలియాస్ అబ్దుల్లా సాయంతో తన భార్యతో అక్రమ సంబంధం ఉందన్న పుకార్లకు స్వస్థి చెప్పాలని సులేమాన్ భార్య ద్వారా ఖాదర్‌బాషా బార్యముందే తిట్టాడు. అబ్దుల్‌రహీం పరువుపోయిందని బావించి అలియాస్ అబ్దుల్లా(26) అదే గ్రామానికి చెందిన తన స్నేహితుడు టేకులపాలెం అరుణ్‌కుమార్(25)తో కలసి సులేమాన్ ఖాదర్‌బాషా హత్యకు కుట్రపన్ని పథకం వేసుకొన్నారు. పథకం ప్రకారమే ఈనెల 18న రాత్రి 7.45గంటలకు ఖాదర్‌బాషా మసీదుకు వెళ్లి వస్తుండగా మాట్లాడేపని ఉందని న్యూటీలో తీసుకొని రైల్వే ప్లై ఓవర్ బ్రిడ్జికి సమీపంలోని డంపింగ్ యార్డు వద్దకు వచ్చి అక్కడ ముందుగానే వెంట తెచ్చుకొన్న కత్తులతో ఖాదర్‌బాషా గొంతులో పొడిచి హత్యచేసి చంపి పరారయ్యారని డిఎస్పి చెప్పారు. హత్య జరిగినట్లు సమాచారం రావడంతో వెళ్ళి మృతదేహం పరిశీలించగా వేంపల్లి పక్కద్దిన్ కొడుకు చింతకాయల వ్యాపారి ఖాదర్‌బాషా హత్య గావించబడినట్లు నిర్ధారణకు రావడం జరిగిందన్నారు. అనంతరం దర్యాప్తు చేస్తుండగా నిందితులు రోడ్డు ప్రమాదానికి గురై పోలీసులకు చిక్కడం జరిగిందన్నారను. వారిని విచారించగా హత్య కేసు ఉదంతం బయటపడిందని తెలిపారు. నిందితులను సోమవారం కురబలకోట వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందినతులను పట్టుకోవడంలో ప్రతిభ కనపరచిన సిఐ రమేష్, ఎస్ఐ దిలీప్‌కుమార్, సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

కాలేజీ వద్ద బ్రాందీ షాపులోద్దు

రైల్వేకోడూరు,'అక్టోబర్ 21,ప్రభాతవార్త:

రైల్వేకోడూరు పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డు స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఉన్న బ్రాంధీ షాపును అక్కడి నుండి వెంటనే తొలగించాలని సోమవారం సిపిఐ,శిరిడి సాయి కళాశాల విద్యుర్థలు భారీ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మెహబూబ్ చాంద్ కు వినతిపత్రం అందజేసి,తాము కళాశాలలకు వెళ్తే సమయంలో మందు బాబులు చెలరేగి అడ్డంకులు సృష్టిస్తున్నారని,వారి వద్ద నుండి కళాశాలకు వెళ్లాలంటే విద్యార్థులు పలు రకాల ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఐ నాయకులు పండుగోలమణి అన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఎక్సైజ్ వారికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి వెంటనే బ్రాందీ షాపును బంద్ చేయాలని ఆదేశించినట్లు పండుగోళమణి విలేకరులకు తెలిపారు.

వ్యవసాయంపై విధ్యార్థులకు అవగాహన

వ్యవసాయం పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రాజంపేట,అక్టోబర్ 21,ప్రభాతవవార్త :

వ్యవసాయం పై విధ్యార్థులకు విధ్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని శాన్వి ఇంటర్‌నేషనల్ పాఠశాల ప్రిన్సిపాల్ విజయ నిర్మల బయాలజీ ఉపాధ్యాయులు శశికిరణ్‌లు విధ్యార్థులకు సూచించారు. సోమవారం పాఠశాలలో చదువుతున్న విధ్యార్థినీ, విధ్యార్థులకు పాఠశాల ఆవరణలో సాగు చేసిన కూరగాయల పంటలు, వివిధ రకాల పండ్ల మెక్కల వద్దకు తీసుకెళ్లి ఏ పంటను ఎలా పండించాలి, వ్యవసాయం ఎలా చేయాలి వ్యవసాయం పట్ల రైతులు పడుతున్న కష్టనష్టాల వంటి అంశాలపై విధ్యార్థులకు అవగాహన కల్పించారు. విధ్యార్థులు కూడా చిన్నతనం నుంచే ఉద్యాన పంటలు, సిరిదాన్యాల పంటలపై అవగాహన పెంచుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివశించే విధ్యార్థుల తల్లిదండ్రులు పొలాలకు వెళ్లే సమయంలో వీరు కూడా వారి వెంట వెళ్లి వ్యవసాయం పై అవగాహన పెంచుకోవాలని వ్యవసాయవమే కాకుండా వ్యాపార సంస్థలు, సమాజ సేవ, తదితర అంశాల గురించి తెలుసుకొని అన్ని రంగాల్లో రాణించేటట్లు విద్యార్థి దశ నుంచే సన్నద్ధం కావాలని వివరించారు. ఈ కార్యక్రమమంలో పాఠశాల అధ్యాపకులు సిబ్బంది త

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నిరసన తెలుపుతున్న కార్మికులు

మదనపల్లె, అక్టోబర్ 21 ప్రభాతవార్త :

మున్సిపాలిటిలోని పారిశద్ధ్య విభాగంలో నెలకొన్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలనిన వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.సురేష్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్‌కార్యాలయం వద్ద యూనియన్ నాయకులతో కలసి కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు నూనె, సోపులు, చెప్పులు, పనిముట్లు, ఇన్సూరెన్స్ తదితర సమస్యలపై గతంలో అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేకపోయిందన్నారు. విజయవాడ వరద సహాయ చర్యల కోసం మదనపల్లె నుండి 70మంది కార్మికులను తీసుకెళ్ళి అక్కడ పనిచేయించారన్నారు. కార్మికులకు అప్పట్లో రెండు జతల బట్టలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినా ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో పనిచ

ఆర్టీసికి ప్రయాణికులే నిధి - వారికి ఎండే గతి

రాజంపేట,అక్టోబర్ 21,ప్రభాతవార్త :

రోడ్డు రవాణా సంస్థకు బస్సులో ప్రయాణించే ప్రయాణికులే నిధి అయితే వారికి బస్సుల కోసం నిరీక్షించే ఎండే గతి కావడం ఆశ్చర్యం. గత వారం రోజుల నుంచి రాజంపేట పట్టణంలోనికి బస్సులను పోలీస్ శాఖ వారు అనుమతించడం లేదు. దీంతో ప్రయాణికుల ఇక్కట్లు వర్ణనాతీతంగా ఉన్నాయి. బస్సులు ఎక్కాలన్నా, దిగాలన్నా కడప, రేణిగుంట, బైపాస్ లోనికి రావాల్సిందే ఎంతో కాలం నుంచి కడప తిరుపతి వెళ్లే బస్లు ఇతర పల్లెలకు వెళ్లే బస్సులు కొత్త బస్టాండు నంచి పాత బస్టాండుకు వచ్చి వేళ్లేవి, అయితే పోలీసుల పుణ్యమా అని బస్సులు లోపలకి రాక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ పాత బస్టాండులో దిగాలన్నా, ఎక్కాలన్నా రూ.50 నుంచి రూ.100లు పెట్టి ఆటోలో రావాల్సిందే అదేవిధంగా పాత బస్టాండు వద్ద దిగి ఎక్కే ప్రయాణికులు కడప రేణిగుంట హైవే బైపాస్ వద్దకు వెళ్లాల్సిందే బస్సుల కోసం ప్రయాణికులు వేచి ఉండాలంటే ఎండే గతి నిలువను నీడ లేదు. రోడ్డు ప్రక్కన రెండు కాళ్లు పెట్టి నిలుచునేందుకు వీలు కూడా లేదు. దీనికి తోడు కడప రేణిగుంట హైవే రోడ్డులో అతివేగంగా వేళ్లే వాహనాల రద్దీ అధికం కాస్తా నిర్లక్ష్యం వహిస్తే బస్సుల కోసం ఎండలో నిలబడే ప్రయాణికులు ప్రమాదాలకు గురి కావాల్సిందే. రాజంపేట డిపో నుంచి ప్రతిరోజు 71బస్సులు సర్వీసు చేస్తుంటాయి. వీటిలో 47 ఆర్టీసికి చెందినవైతే 24 ప్రైవేటు బస్సులు ఉన్నాయి. ప్రతిరోజు ఆదాయం కూడా రూ.9 నుంచి రూ.15లక్షల లోపు ఉంటుంది. సంస్థకు ప్రతిరోజు లక్షల్లో ఆదాయాన్నిచ్చే సంస్థకు నిధిలాంటి ప్రయాణికులకు నిలువను నీడ లేదు పట్టణంలో నుంచి బస్సుల రాకపోకలను నిలిపివేయడంతో రోడ్డుపై మండుటెండలకు వర్షానికి తడుస్తూ నిరీక్షించే పరిస్థితి ప్రయాణికులది. ఎంతో కాలంగా టౌన్‌లో నుంచి వెళుతూ వచ్చే బస్సులను ఒక్కసారిగా ఆపి పోలీసులు దారి మళ్లించడంతో ప్రయాణికుల ఇక్కట్లు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఇదే అదునుగా ఆటో వాహన దారులకు మంచి కలెక్షన్లు కూడా లభిస్తున్నట్లు తెలుస్తోంది. బస్సుల చార్జీల కంటే ఇంటి నుంచి బస్సుల కోసం వచ్చే ఆటోల చార్జీలే అధికంగా ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. పోలీసులు, ప్రయాణికులపై దయతలచి ఆర్టీసీ బస్సులను పట్టణంలో నుంచి గతంలో విధంగానే వెళ్లనిస్తే ప్రయాణికులను అగచాట్లు. ఖర్చులు తగ్గుతాయని ప్రాదేయపడుతున్నారు.

బస్సుల కోసం రోడ్డు ప్రక్కన ఎండలో నిరీక్షిస్తున్న ప్రయాణికులు

గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె, అక్టోబర్ 21 ప్రభాతవార్త :

గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. సోమవారం పల్లెపండగ పంచాయితీరాజ్ వారోత్సవాల్లో భాగంగా మూడవరోజు రూరల్ మండలంలోని వివిధగ్రామాల్లో సిసిరోడ్లు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు రూ.6కోట్లతో ఉపాధిహామీ పథకం కింద సిసి రోడ్లు, మురుగునీటి కాలువలు, కల్వర్టుపనులు చేపట్టడం జరుగుతుందన్నారు. గత ఐదేళ్ళలో వైసిపి ప్రభుత్వం గ్రామాభీవృద్ధిని పూర్తిగా విస్మరించిందన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాలుగు నెలల్లోనే నియోజకవర్గమంతా పార్టీలకు అతీతంగా ప్రజా అవసరాల మేరకు రోడ్లు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. రూరల్ మండలంలో 65 సిసిరోడ్లుకు భూమిపూజ చేయడం జరిగిందన్నారు. ఇంకా వివిధ పథకాల కింద గ్రామాల్లో అభివృద్ధి పనులకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. పల్లెపండగ వారోత్సవాలకు గ్రామాల్లో విశేష స్పందన లభిస్తొందన్నారు. అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తుందోన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లతో పాటు ఎంపిడిఓ మస్తాన్‌వల్లి, జనసేన నాయకులు రామాంజనేయులు, టిడిపి నాయకులు నాదేళ్ళ విద్యాసాగర్, షంషీర్, జేసిబి వేణు, జేసిబి మధు, సర్పంచ్ ప్రభాకర్, ఉత్తమరెడ్డి, చలపతి, నవీన్‌చౌదరి, పూలకుంట్లహరి, హరిబాబు, మల్లికార్జునరెడ్డి, తిమ్మరాయుడు, వెంకటరమణ యాదవ్, చల్లా శ్రీనివాసులు, తదితర నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

చంద్రబాబు ఆదేశాలే శిరోధార్యం

పీలేరు, అక్టోబరు 21 ప్రభాతవార్తః

రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు శిరోదార్యం అని పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం పీలేరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు బూతు కమిటీ మెంబర్లు అనుబంధ సంఘాల నాయకులతోకలిసి సమావేశం జరిగింది. ఈసందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కొంతకాలమైందని రాష్ట్ర ఆర్థిక లోటు పాట్లను సరిదిద్దే కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి తలమునకలై ఉన్నారని చెప్పారు. ముఖ్యంగా పీలేరు నియోజకవర్గంలో కార్యకర్తలు అధైర్యపడాల్సిన అవసరం లేదని త్వరలోనే అన్ని సర్దుకుంటాయని ఇప్పుడిప్పుడే కార్యకర్తలు నాయకులకు సముచిత స్థానం కల్పించే దిశగా కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు. పార్టీ కష్టకాలంలో తమ వెంట ఉండి పార్టీ గెలుపునకు కషిచేసిన ఏ ఒక్కరిని విస్మరించమని అందరికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని సూచించారు. ముఖ్యంగా పార్టీ అధికారంలో లేనప్పుడు సభ్యత్వ నమోదు కార్యక్రమం చురుగ్గా చేశారని, ప్రస్తుతం అధికారంలోకి వచ్చాక మరింతగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని ఇందుకు ప్రతి ఒక్కరు కషిచేయాలనికోరారు. 26వ తేదీ నుంచి చేపట్టనున్న తెదేపా సభ్యత్వ నమోదులో గతంలో రెండు లక్షలు వరకు ప్రమాద భీమా ఉండేదని ఇప్పుడు రూ.5లక్షలు ప్రమాద భీమా పెంచినట్లు తెలిపారు. దీనిని దష్టిలో ఉంచుకుని స్వచ్ఛందంగా పార్టీ నాయకులు కషిచేసి సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో నియోజకవర్గం రెండు మూడు స్థానాల్లో ఉండేలా, కషిచేయాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి

భూకబ్జాలకు పాల్పడితే సంస్కతి వద్దుః

తెదేపా నాయకులు, కార్యకర్తలు భూకబ్జాలకు పాల్పడే సంస్కతిని అలవర్చుకోవద్దని పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించవద్దని పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించవద్దని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి హితవు పలికారు. మనం చేసే ప్రతి పనిని ప్రజలు గమనిస్తుంటారన్నారు. గత వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు చేసిన విధంగా చెరువులు, కుంటలు, గుట్టలు ఇతర ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు పాల్పడ్డారు. మనం కూడా అలా చేయరాదని చెప్పారు. ఈసమావేశంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు కోటపల్లె బాబురెడ్డి, మద్దిపట్ల సూర్యప్రకాష్‌రెడ్డి,మాజీ జడ్పీటీసీ మల్లెల రెడ్డిబాషా, బీసీ నాయకులు పురం రామమూర్తి, మాజీ మండలాధ్యక్షులు అమర్నాథరెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు యల్లెల రెడ్డెప్పరెడ్డి వసంతల రాజ, తదితర తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితురాలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రొద్దుటూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

బద్వేల్‌లో దస్తగిరమ్మ అనే మైనర్ బాలికపై జరిగిన దారుణ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ హృదయ విదారకమైన సంఘటనకు గురైన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని నూర్ బాషా దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు నాగూరు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దస్తగిరమ్మ అనే మైనర్ బాలికలను ప్రేమ పేరుతో వేధింపులు గురిచేసి దహణం చేసిన సంఘటన అమానుషం అని అన్నారు. సమాజంలో ఇలాంటి ఘటనలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల పైనే జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం స్పందించి పోలీస్ శాఖ నిందితుని అరెస్ట్ చేయడం హర్షణీయం అన్నారు. ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చట్టాలలో మార్పులు తెచ్చి నిందితులపై కఠినంగా శిక్షలు పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో గొడిగనూరి పీరయ్య, మద్దూరు ధర్మేంద్ర, దుత్తలూరు బాలచంద్రుడులు పాల్గొన్నారు.

వీరజవాన్‌కు అశ్రునివాళులర్పించిన ఎంపీ, మాజీ ఎమ్మెల్యే

బ్రహ్మంగారిమఠం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

చత్తీస్‌ఘడ్ నారాయణపూర్ జిల్లా అబుజ్‌మడ్ అటవి ప్రాంతంలో మావోయిస్టులు అమర్చించిన ఐఈడి బాంబు పేలుళ్లలో మృతి చెందిన కడపజిల్లా, బ్రహ్మంగారి మఠం మండలం పాపిరెడ్డిపల్లె గ్రామ నివాసి కొడవటిగంటి రాజేష్ పార్థివ దేహానికి సోమవారం కడప పార్లమెంటు సభ్యులు వైఎస్.అవినాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, వైసీపీనాయకులు ఎంపీపీ వీరనారాయణరెడ్డి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన వీరజవాన్ రాజేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని ఇలాంటి వీరులను కోల్పోవడం నిజంగామన దురదృష్టమని జవాన్‌కు భార్య, ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారని వారికి తమ పార్టీ తరపున అన్నివిధాలాఅండదండలు ఉంటామని, అలాగే ప్రభుత్వం, ముఖ్యమంత్రి రాజేష్ మృతి పట్ల స్పందించి ఆ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియో ప్రకటించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ముఖ్యమంత్రికి లేఖ రాయడం జరుగుతుందన్నారు.మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ జవాన్ మృతి తమను తీవ్రంగా కలచివేసిందని దేశరక్షణలో అమరుడైనరాజేష్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. వీరి వెంట మాజీ ఆర్టీసీ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు, మాజీ వ్యవసాయ సలహాదారుడు ప్రసాద్, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్, సర్పంచ్‌లు సుదర్శన్‌రెడ్డి, లక్ష్మిదేవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి

కడప క్రైం, అక్టోబరు 21, ప్రభాతవార్త:

జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ప్రజల నుంచి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి వారి సమస్యలను పరిష్కరిస్తామని ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయానికి రాలేని వారు ప్రజలు జిల్లాలోని పోలీసు స్టేషన్‌లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాల్లో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు ఫిర్యాదులను ప్రజా సమ్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

రాజంపేట, పుల్లంపేటలో విజిలెన్స్ దాడులు

ఆకస్మిక తనిఖీలలో విద్యుత్ చౌర్యంపై కేసులు

రాజంపేట అర్బన్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

విద్యుత్ చౌర్యంపై విజిలెన్స్ విభాగం దాడులకు శ్రీకారం చుట్టింది. సోమవారం డిపిఈ శ్రీనివాస్ బాబు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించింది. పలు చోట్ల విద్యుత్ చౌర్యంపై కేసులు నమోదు చేసింది. విద్యుత్ శాఖ డి.పి.ఈ సూపర్డెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ బాబు బృందం రాజంపేట డివిజన్ పరిధిలోని పుల్లంపేట మండలం, రాజంపేట మండలంలో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీలలో బ్రిక్స్ ఇండస్ట్రీలో ఉన్న బోరుకు వ్యవసాయ కనెక్షన్‌లో నుంచి వాడుతుంటే కేసును నమోదు చేశారు. అలాగే మినరల్ వాటర్ ప్లాంట్స్‌ను క్యాటగిరి 2లో ఉండవలసినవి కొన్ని చోట్ల కేటగిరి 3 కింద ఉన్నాయి. వీటిని కేటగిరి మార్చాలని అధికారులను ఆదేశించారు. గృహములు, వాణిజ్య సముదాయాల సర్వీస్‌లను కొన్నిటిని పరిశీలించి విద్యుత్ చౌర్యం చేస్తుంటే వారిపై కేసులు నమోదు చేశారు. విద్యుత్ చౌర్యంపై డివిజన్ ఆఫీస్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. కొన్ని ప్రదేశాలలో కొత్త విద్యుత్ కనెక్షన్లు మంజూరులో పోల్ నుంచి ఇంటి వరకు 30మీటర్ లోపల ఉంటేనే విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని సూచించారు. అలా లేనిచో ఎస్టిమేట్ వేసి విద్యుత్ స్థంబానికి అమౌంట్ కట్టిన తర్వాత విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ చౌర్యము నేరమని విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో విజిలెన్స్ ఈఈ రమేష్, రాజంపేట ఈఈ రాజశేఖర్ రెడ్డి, డిఈఈ సురేంద్ర నాథ్, ఏఈలు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన

రైల్వేకోడూరు,అక్టోబర్ 21,ప్రభాతవార్త:

రైల్వేకోడూరు పట్టణంలోని శ్రీ వశిష్ట డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రైల్వేకోడూరు ఎస్సై నవీన్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వలన యువత వారి భవిష్యత్తును ఎంతగా ప్రభావితం చేస్తుందో వివరించారు.ముఖ్యంగా ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఉండాలని యూత్ ప్రత్యేక శ్రద్ధతో వాటి జోలికి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.మాదక ద్రవ్యాలను సామాజిక సందర్భాల్లో తిరస్కరించడం మంచిదని మాదకద్రవ్య దుర్వినియోగం పై అవగాహన పెంచేందుకు గ్రామాలలో, సమాజంలో ఎలా మార్పులు తీసుకోవాలో తెలుసుకోవాలని ఎస్సై నవీన్ వివరించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ రెడ్డి శ్వర్ సురేష్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొదలైన అయ్యప్ప దీక్షలు

ఖాజీపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

సాధారణంగా అయ్యప్ప దీక్షలు పరమ శివునికి ప్రీతికరంగా భావించే కార్తిక మాసంలో స్వీకరించి మండల కాలం పాటు దీక్షని చేసి శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానంతరం దీక్షని విరమిస్తుంటారు. కానీ ఈ సంవత్సరం మండలంలో పక్షం రోజుల ముందు నుండే భక్తులు అయ్యప్ప మాలని ధరిస్తున్నారు. ఖాజీపేటలో దాతల సహకారంతో అధ్యక్షుడు పి.వి కృష్ణారెడ్డి మరియు మిత్ర బృందం కమిటి సభ్యులు నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయం నందు గురుస్వామి రాఘవరెడ్డి, ఆలయ పూజారి సమక్షాణ మండలం నుండే కాక చుట్టుపక్కల మండలాల దీక్షాదారులు దీక్ష తీసుకుంటున్నారు. గురుస్వామి రాఘవరెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం ఈ ఆలయం నందు ఇప్పటికే దాదాపు 150మంది అయ్యప్ప దీక్ష తీసుకున్నారని తెలిపారు. దీక్ష తీసుకున్న స్వాములు దీక్షానియమాలు పాటించి స్వామి అనుగ్రహాన్ని పొందాలన్నారు.

ఘనంగా వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు

చాపాడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

శైవ క్షేత్రాలలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అల్లాడుపల్లి శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు సోమవారం వేకువ జాము నుండి అర్చకులు భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు అర్చనలు, అలంకారాలు నిర్వహించారు. శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం యందు కార్తీక మాసంలో విశిష్ట పూజలతో పాటు, మహా శివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. కాలజ్ఞాన వేత్త శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి స్వయంగా శిల్పం చెక్కి ప్రతిష్టించిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం భక్తుల కొంగు బంగారంగా వెలసిన శ్రీ వీరభద్ర స్వామి దర్శణం కోసం జిల్లా నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడ పెద్దఎత్తున భక్తులు వస్తుంటారు. అలాగే ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేస్తారు. ఇందులో భాగంగా సోమవారం భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి అన్నదాన సత్రం యందు పెరుగు కృష్ణయ్య యాదవ్, కొండపల్లి శేషగిరి కుటుంబ సభ్యులు సంయుక్తంగా పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రలంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి మారుతీ ప్రసాద్, టిడిపి నాయకులు పెరుగు వీరనారాయణ యాదవ్, దేవస్థాణం మాజీ చైర్మెన్ గోసుల వీరారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, అర్చకులు, దేవస్థాణ సిబ్బంది పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటిన కానిస్టేబుల్ సుబ్రమణ్యం

లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్21, ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లె టౌన్ నందు గుర్తు తెలియని వ్యక్తి ప్రమాదవశాత్తు జిల్లా పరిషత్ హైస్కూల్ ఎదురుగా కల్పలత ఫ్యాన్సీ స్టోర్ పక్కన బండరాయి పైన పడడంతో తలకు బలమైన గాయమైయింది. నడవలేని స్థితిలో ఉన్న ఆ వ్యక్తిని ఆ పరిసర ప్రాంతంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ సుబ్రమణ్యం మానవతా దృక్పథంతో అతనిని లేని ఆటోలో చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఈ దృశ్యాన్ని చూసిన ప్రజలు కానిస్టేబుల్ సుబ్రమణ్యాన్ని శభాష్ పోలీస్ అని ప్రజలు మెచ్చుకున్నారు.

సౌత్‌జోన్ ఇండోర్ ఆర్చరీ ఛాంపియన్ షిప్‌లో రజత పతకం సాధించిన లక్కిరెడ్డిపల్లె వాసి అభినయ్

లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్21, ప్రభాతవార్త:

మండల పరిధిలోని అనంతపురం గ్రామ పంచాయతీ ఈడిగపల్లెకు చెందిన సి. హరినాథ్ కుమారుడు సి. అభినయ్ బెంగుళూరులో జరిగిన సౌత్ జోన్ ఆర్చరి ఛాంపియన్ షిప్‌లో ఆంధ్రప్రదేశ్ నుండి కాంపౌండ్ విభాగం నందు రజత పతకం సాధించాడు. ఈ సందర్భంగా విలువిద్య నందు పతకం సాధించిన సందర్భంగా అభినయ్‌ని కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, అదనపు ఎస్పీ ప్రకాశ్‌బాబు, ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్యలు సోమవారం అభినందించారు. అనంతరం ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడల్లో నైపుణ్యం సాధించి ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆయన ఆకాంక్షించారు.

అమ్మకపు అగ్రిమెంటు వున్నంత మాత్రాన యాజమాన్య హక్కులు బదిలీ కాజాలవు

(భారత అత్యున్నత న్యాయస్థానం స్పష్టీకరణ)

బద్వేలు, అక్టోబరు 21 ప్రభాతవార్త :

అమ్మకపు అగ్రిమెంటు చేసుకున్నంత మాత్రాన ఆ ఒప్పందం యాజమాన్య హక్కులను బదిలీ చేయజాలదని లేదా ఏలాంటి టైటిల్ అనగా హక్కుమూలములు (దస్తావేజు పట్టా) కల్పించబోదని భారత అత్యున్నత న్యాయస్థానం (సుప్రీం కోర్టు) తేల్చి చెప్పింది. 1990 లో కుదిరిన ఓ అమ్మకపు అగ్రిమెంటుకు సంబంధించి 2011 లో దాఖలైన వ్యాజ్యములో భారత అత్యున్నత న్యాయస్థానం ఈ తీర్పును వెలువరించింది. ఆస్తి బదలాయింపు (ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ప్రాపర్టీ యాక్టు) చట్టంలోని సెక్షన్-54 ప్రకారం అమ్మకపు అగ్రిమెంటు దానం తట అదే ఆస్తిపై హక్కులను దఖలుపరుచదని కోర్టు పేర్కొనింది (మునీషమప్ప ఎదిరి ఎన్.రామారెడ్డి అండ్ అదర్స్ (సివిల్ అప్పీల్) నెం.10327 ఆఫ్ 2011). సాధ్యమైనంత వరకూ అమ్మకపు అగ్రిమెంట్లను రిజిస్ట్రేషన్ చట్టముననుసరించి రిజిస్ట్రేషన్ చేసుకొనుట ఉత్తమమైనదని తేటతెల్లమవుతున్నది.

ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రధాన ధ్యేయం

ప్రజా సమస్యలు వింటున్న సబ్ కలెక్టర్

రాజంపేట,అక్టోబర్ 21,ప్రభాతవవార్త :

ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ అధికారుల ప్రధాన ధ్యేయం అని రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోం నైదియూ దేవి పేర్కొన్నారు. సోమవారం ఆమె ప్రజా పరిష్కార వేధిక కార్యక్రమానికి ప్రజల నుంచి వచ్చే సమస్యల వినతి పత్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు చిన్న చిన్న సమస్యల కోసం అర్జీలు చేతపట్టుకొని కార్యాలయాలకు వెళుతున్నారన్నారు. అలా సమస్యలను పెంచకుండా మండల స్థాయి అధికారులు ప్రజల నుంచి వచ్చిన అర్జీలను తీసుకొని సత్వరమే పరిష్కరించాలన్నారు. మండలాల్లో సమస్యలు పరిష్కారం కాకపోతే రాజంపేట సబ్ కలెక్టకర్ కార్యాలయంలో అర్జీలు ఇవ్వలని అక్కడికొచ్చిన ప్రజలకు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ జిల్లా కార్యాలయాలకు వెళ్లకుండా మండల కార్యాలయాల్లోనే అధికారులకు అర్టీలు అందజేయాలన్నారు. అదేవిధంగా మండల స్థాయి అధికారులు కూడా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా పరిష్కార వేధిక కార్యక్రమమంలో వచ్చిన అర్జీలకు తగిన పరిష్కారం చూపేందుకు అధికారులు సన్నద్ధం కావాలని ఆమె సూచించారు.

సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తా

- సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

పులివెందుల, అక్టోబరు 21, ప్రభాతవార్త ః

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తామని పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని తన స్వగృహంలో సోమవారం ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. బాధితుల సమస్యలను విని వాటి పరిష్కారానికి కృషి చేశారు. సమస్య చెప్పిన వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. న్యాయబద్ధమైన సమస్యలను ఖచ్చితంగా పరిష్కరిస్తానని అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యలను పరిష్కరించడమే తన అభిమతం అన్నారు. బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన దాదాపు రూ.10లక్షల మొత్తానికి సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. పులివెందుల నియోజకవర్గానికి చెందిన కాచర్ల రమీజ, చందుల కోటిరెడ్డి, రామిరెడ్డి పురుషోత్తంరెడ్డి, సన శృతిలతయ, ఉమ్మినేని గంగినాయుడు, లింగాల వెంకట రంగారెడ్డి, సౌమ్య, కృష్ణయ్య, పందిళ్లపల్లె నిహాల్‌రెడ్డి, కొమ్మా లక్ష్మిదేవి, మేకల దితేంద్రకుమార్‌లు అనారోగ్యానికి గురై వివిధ ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్నారు. వీరందరికీ ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. సీఎం సహాయనిధి అందించేందుకు కృషిచేసిన ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

వార్త

రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందలి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను ద